17-01-2005

ఆదివారం

ప్రజాశక్తి

జనవరి 16, 2005

శ్రీకాకుళం

Entered

డాగ్ డిటెక్టివ్‌లు

(16-1-2005నుంచి 22-1-2005వరకు)

హ్యాపీ బర్త్‌డే

అశోక్‌కుమార్
1సం॥, 16.1.2003
ఉమ-రామయ్య
రావినూతల-ఖమ్మం

ఝాన్సీ
3సం॥,16.1.2002
మంజుల-రాములు
లింగంపల్లి-రంగారెడ్డి

కె. శ్రీదన్వి
3సం॥, 16.1.2002
శార్వాణి-శ్రీనివాస్
ఉప్పల్-హైదరాబాద్

చంద్రమౌళి
జనవరి-16
పద్మావతి-తిరుపతిరావు
సింధియా న్యూ కాలనీ-విశాఖపట్నం

హరిత-హరీష్
7సం॥, 16.1.1998
విజయలక్ష్మి-శంకరరావు
ఉక్కునగరం-విశాఖపట్నం

టి. హర్ష వర్ధన్
3సం॥, 17.1.2002
గీత-నందేశ్వరరావు
సాలగ్రామం-విశాఖపట్నం

సృజన
2సం॥, 19.1.2003
సుజాత-గణేష్
పలుగుర-విజయనగరం

జోత్స్న
9సం॥, 21.1.1996
ప్రత్యూష-వరప్రసాదరెడ్డి
బేతంచెర్ల-కర్నూలు

మనీష్
1సం॥, జనవరి-2004
ఈశ్వరి-సంజయ్
లైన్‌వాడ-నల్లగొండ

ఖాజావలి
5సం॥, జనవరి-2000
షాహిన-బాజి
ఆకివీడు-ప॥గో॥

సమీర్ సాయి మహేష్
2సం॥, జనవరి-2003
శ్రీనివాసరావు
బాపట్ల

లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



సునామీ

జనవరి 2వ తేదీ అనుబంధం కవర్‌స్టోరీలో 'సైలెంట్ కిల్లర్'లా దొంగదెబ్బ తీసిన 'సునామీ' విశ్లేషణ చదివి విస్మయానికి గురయ్యాం. సముద్ర అంతరాళాలలో నిశ్శబ్దంగా ప్రయాణించి తీరం చేరాక అసలు స్వరూపం చూపే సునామీ పూర్వాపరాలు తెలిశాయి. ఇలాంటి ఉత్పాతాల గురించి ముందుగా పసిగట్టి నిరోధించే దిశగా పరిశోధనలు జరగాలని ఆశిద్దాం.

-వి సుభాషిణి, అనంతపురం

దొంగదెబ్బ

సునామీ ఎందరో జీవితాలను బలి తీసుకుంది. అనుభవంలో లేని దొంగదెబ్బ అని రచయిత వర్ణన చాలా కరెక్ట్. రెండువేల కిలోమీటర్ల దూరంలో మొదలవ్వడం, మన తీరాన్ని ప్రభాత సమయంలో తాకడం, ఆదివారం నాడు విహారయాత్రకని, పిక్నిక్‌లకని వెళ్ళడంతో సునామీ దాదాపు లక్షన్నరమందిని పొట్టనపెట్టుకుంది. ఇప్పటికైనా సునామీని గుర్తించే విధంగా తగిన పరిశోధనలు జరపాలని కోరుతున్నాం.

-బుర్రి కుమార్‌రాజా,
గుంటూరు

సముద్ర భూకంపం

ఈ సముద్ర భూకంపమయిన 'సునామీ' గురించి అందరికీ అర్థం అయ్యేలా బొమ్మలతో సహా ప్రచురించారు. బాగుంది. సముద్రంలో ఎందుకు భూకంపం వస్తుంది, దాని తీవ్రత ఎలా వుంటుంది? చాలా బాగా వివరించిందా వ్యాసం. భూకంప పరిశోధన కేంద్రం డైరెక్టర్‌గారు చెప్పిన విధంగా పెద్దపెద్ద నగరాల్లో అపార్టుమెంట్‌లకు సంభవించే ప్రమాదాలు తెలియకో, మరెందుకో ఎక్కువ అంతస్తులు కడుతున్నారు. అవి నివారిస్తే బాగుండు.

-గుడివాడ మల్లిఖార్జునరావు,
వెదుళ్ళపల్లి, గుంటూరుజిల్లా.

ఆసక్తికరం

కవర్‌స్టోరీ ఆసక్తికరంగా ఉంది. ఇది ఎలా వస్తుందో చక్కగా వివరించారు. సునామీ ప్రభావం తీరప్రాంతవాసులకు ఎక్కువగా ఉండకుండా ఉండాలంటే, బీచ్‌ల దగ్గర మొక్కలు ఎక్కువగా పెంచాలి.

-బాసంగి లక్ష్మీకాంతమ్మ,
గాజువాక, విశాఖపట్నం

రియల్‌స్టోరీ

ఈ వారం రియల్‌స్టోరీలో 'జీవితాన్ని తిప్పిన గడియారం' చాలా బాగుంది. మీసాల శివకుమారి, ఆడవాళ్ళు ఇంట్రస్ట్ చూపని పనిలో నైపుణ్యం సాధించి భర్తకు చేదోడువాదోడుగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తోందని చదివితే చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. అంతేకాకుండా తన ఇద్దరు తమ్ముళ్ళను కూడా వాచ్ రిపేరింగ్ వృత్తిలో నిలబడేట్టు చేసింది. బతకడానికి డిగ్రీలు మాత్రమే కాదు, ఇటువంటి పనులు ఉపయోగపడతాయని నిరూపించింది.

-వైదా ఈశ్వరరావు, మింది,
విశాఖజిల్లా

వాచీ రిపేరర్

జీవితం తిప్పిన గడియారం వ్యాసంలో ఎవరో వస్తారని ఏదో చేస్తారని వారికోసం ఎదురు చూడకుండా తన స్వశక్తితో స్వయం ఉపాధిని సంపాదించుకున్న శివకుమారి ఎందరికో ఆదర్శప్రాయం. ఆమె కృషి, దీక్షా, పట్టుదల ఆమెకు నేస్తాలుగా ఉండటం నిజంగా అభినందనీయం.

-మేడూరి సత్యనారాయణ,
ఖైరతాబాద్, హైదరాబాద్

కొత్త ఏడాదికిస్వాగతం బాగుంది

26వతేదీ సంచికలో న్యూ ఇయర్‌కి స్వాగతంపై కవర్‌స్టోరీ బాగుంది. కొత్తసంవత్సరం వేడుకలను జరుపుకునే సంప్రదాయం ఎలా మొదలైందనే దానిపై రచయిత ఇచ్చిన వివరణ బాగుంది. 'చెరువు' కథలో నీటి ప్రాముఖ్యతను జనం విస్మరిస్తున్నారనే విషయం చక్కగా చెప్పారు. 2004 రౌండప్ వివరణాత్మకంగా, సంవత్సరం మొత్తంలో జరిగిన సంఘటనలు ప్రచురించడం వల్ల తెలుసుకునే అవకాశం కలిగింది.

-యడవల్లి మణిశ్రీనివాస్,
గన్నవరం, కృష్ణాజిల్లా

మనలో మాట

లంచం

లడ్డూలు రుచిగా వుంటాయి!

ఫ్రీగా దొరికితే...

వాటి రుచికి లిమిట్సు అస్సలుండవు!

బందరు నుంచి భక్తుడెవరో నాకోసం తెచ్చిన లడ్డూలు సంతోషంగ స్వీకరిస్తాను. మచ్చుకి ఒకటి రెండు నోట్లో వేసుకుని అద్భుతమని సర్టిఫికెట్ కూడా యిస్తాను!

అంతవరకు బాగానే వుంటుంది కథ!

ఆ తర్వాత అతను తాపీగా తన సొంత కథ వినిపిస్తాడు. ఆ కథలో అతను అడిగే వరాల తాకిడికి తట్టుకోవడం కష్టమవుతుంది. కళ్లుతిరిగి పడి పోతాను. ఉక్కిరిబిక్కిరై తిన్నది కక్కేసుకుంటాను!

దిక్కుమాలిన సీజను!

అవతల మనిషికి నాతో పని పడ్డప్పుడు మాత్రమే నా మీద ప్రేమాభిమానాలు పొంగిపొర్లి వరదలయ్యే సీజనిది!

ఎల్లాంటి సీజనైనా...

లెక్కమాట మరిచిపోతే పుట్టగతులుండవు!

ఏం చేసినా...

అది లెక్క ప్రకారమే చేయాలి!

ఆఫ్టరాల్ లడ్డూలు తినిపించి నా చేత లక్షల్లో ముడిపడ్డ పనిచేయించుకోడానికి రూలూప్పుకుంటుందా?

అతనిక్కావలసింది నా సాయం!

నాక్కావలసింది లంచం!

బందరు లడ్డూలు చేతిలో పెట్టి అదే బరువైన లంచంగా భావించడం భావ్యంగా వుంటుందా?

నేను ఎల్లాంటి మనిషిని?

రోడ్డుమీద అయిదు కాగితం దొరికితే ఈ నోటు ఎవరిదని సొంతదారుడు దొరికేంతవరకు సమస్తమైన వారిని అడిగి అలసిపోతాను!

అదే అయిదొందలనోటైతే గుట్టుగా జేబులో తీసుకుని ఆటోఎక్కి మాయమైపోతాను! నాతో పెట్టుకుంటాడా?

అంచేత...

మంచీ చెడూ... పాపం పుణ్యం వగైరాలు 'రేటు'ని బట్టి వుంటాయ్ గాని... నీతుల్ని బట్టి కాదని అతనికి ఎందుకు చెప్పాలి?

ఏమంటారు? ఈ సిద్ధాంతం లంచం ఉన్న ప్రతీచోటా ఉన్నదే కదా?!

ఈ సంచికలో . . .

జిరా!	. . . 3
కార్టూన్ కదంబం...	. . . 4
కవర్ స్టోరీ	. . . 5
జీవనశైలి	. . . 10
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
ఇంతి సంగతి	. . . 16
కచేరి	. . . 17
ఆరోగ్యం	. . . 18
పుస్తక పరిచయం	. . . 20
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...

గెలుపెవరిది?

కథ ... 8, 9

విదేశీ ఉత్తరం



రియల్ స్టోరీ ... 14, 15

ప్రకృతి సోయగాల బాంధవఘడ్

టూరిస్ట్‌గైడ్ . . . 21

టీవీ నందులు

కళాసాహితి . . . 22, 23

ఓరా!



బుష్షా...లాడెనా...!?

మనకు సంక్రాంతి కోళ్ళపందాలు ఎట్లాగో...మన అల్బేనియా అన్నయ్యలకు హేపీ న్యూ ఇయర్ కోళ్ళపందాల హేపీ అలాగన్నమాట! అయితే ఈసారి ఆ హేపీలో ఇంకో హేపీ కూడా జతచేసుకున్నారు. దక్షిణ అల్బేనియా రాజధాని టిరానాకు దగ్గర్లోని ముస్టాఫాకోక్ గ్రామంలో పందేనికి కత్తులు కట్టిన టర్కీ కోళ్ళకు బిన్‌లాడెన్, బుష్ అని పేర్లు పెట్టుకున్నారు. ఒకవేళ బిన్‌లాడెన్‌కోడి కత్తి కాటా దెబ్బలకు తట్టుకోలేక బుష్‌కోడి నేలకొరిగి, కూర దాకలోకి వెళితే...నిజం బుష్ ఈ అల్బేనియాదేశపు కూరా-చట్టీ, కొంపా-గోడూ, ఇల్లూ-వాకిలీ ఉంచుతాడా అని!? ఎనీ వే...ప్రస్తుతానికి టర్కీకోళ్ళ పందెం జరిగింది మరి!!!

వీరపూజలందుకొనుమా...

రాజకీయాల్లో వ్యక్తిపూజ పనికిరాదని గతంలో పెద్దలెందరో చెప్పారు మరి! ఇప్పుడెవరన్నా ఆ మాటంటే... అందులోనూ గ్వాలియర్‌లో అంటే...వాడి పని "శ్రీమద్ అయోధ్యరామారమార్పణ గోవిందో హారి!!" ఎందుకనగా... గ్వాలియర్ నందు శ్రీశ్రీశ్రీ అటల్‌బిహారీ వాజపేయి గారు 1924న క్రిస్మస్‌రోజున పుట్టియుండెను. వారికి మొన్నటి డిశెంబరు 25కి డెబ్బయ్‌తొమ్మిది వత్సరంబులాయెను. ఒక వీరభక్త వాజపేయం ఆయన నిలువెత్తు విగ్రహం తయారుచేయించి, పవిత్ర గంగా-యమున నదీజలాల్లో ముంచి మరీ 'అటల్‌గుడి'లో ప్రతిష్ఠించాడుట! ఈ భక్తాగ్రేసురుడి వీరపూజ ముందు బిజెపి వారి 78 అడుగుల పొడవుగల గ్రీటింగ్ కార్డు ఎందుకు పనికొస్తుంది?! అంత పొడవు కార్డుపై పడి వేలాదిమంది వాజపేయి అభిమానజన పరివారం శుభసందేశాలు కూడా రాశారు మరి!!!





"అంబా...ఏవన్నా ఎయ్యండో..."

అంబా అని మోరెత్తుకుని ఎంత మొత్తుకున్నా పాపం పశువులకు వెయ్యడానికి ఏమున్నాయని? ఊటీలో 'హోటల్ ఎ ఎక్స్ ఎన్'లోకి దర్జాగా ఆ ఆవుతల్లి వెళ్ళబోతోంది. కానీ వెయ్యడానికి ఇదివరకటిలా ఇడ్లీ ఊతప్పం వేస్తుంటే ఆ మినపప్పు పొట్టన్నా వీటికి దక్కేది. ఇప్పుడు అన్నీ పిజ్జా, బర్గర్లు, ఫ్రూట్ సల్లాడ్‌లు, నూడిల్ ఫ్రైలే టిఫిన్లుగా అయిపోయాక ఏం వేస్తారు? దానితో ఈ పశువులూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు తినీతినీ యాష్టకొచ్చాయి. వీటి పాలు మాత్రం క్రీములుగా తయారుచేయడానికి కావాలి...వీటి మొహాన పడేయడానికి మాత్రం ఏంవుండవు!

కార్టూన్ కదంబం


వేలూరు జైలు
మఠానికి వెళ్లదామా స్వామి అన్నానంతే...
బెయిల్ ఇస్తే మఠం భూములకు
జయేంద్ర విన్నపం
జయేంద్రుకు బెయిలు మంజూరు
జయేంద్ర
నారు

నిజామాబాద్
ఇది ప్రభుత్వ భూమి అక్రమంగా గుడిసెలు వేసావ్ కావాలంటే బంగళా కట్టుకో కూల్చం...


కంగారు పడకండి సార్, విచారణ జరపమన్నది ఆస్తులపైన కాదు భూములపైనేనట
నాగం
బాబు, వైఎస్ భూములపై న్యాయ విచారణ జరపాలి
—నాగం

డాగ్ డిటెక్టివ్‌లు

పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ

కుక్కలు విశ్వాసంగా ఉంటాయని ఇళ్లల్లో పెంచుతుంటారు. ఇంటిని కాపలా కాయడంతో పాటు యజమానిపై ఈగవాలకుండా చూడటంలో అన్ని జంతువులకన్నా విశిష్టత చూపిస్తాయి. కేవలం ఇళ్లల్లో కాపలా కోసం కుక్కల్ని పెంచడం సాధారణంగా జరిగే విషయం. నేరస్తుల్ని పట్టుకోవడంలోనూ, పోలీసుల విధి నిర్వహణలో సహకారాన్ని అందించడంలో కూడా కుక్కలు ప్రత్యేకమైన సేవలను అందిస్తున్నాయి.

ఎక్కడ ఏ నేరం జరిగినా, నేరస్తుడు తప్పించుకుని పారిపోయినా పోలీసు అధికారులు కుక్కల మీదకూడా ఆధారపడుతుంటారు. నేరస్థలంలో ఆధారాల కోసం పరిశీలన చేయడం, నేరస్తుడి వాసన ఆధారంగా రంగంలో దిగడం జరుగుతుంది. ఎన్నో కీలకమైన కేసుల్లో పోలీసు జాగిలాల కారణంగానే నేరస్తులు చట్టం ముందు లొంగిపోతున్నారు. రాష్ట్రంలో ఏ పెద్ద నేరం జరిగినా ముందుగా గుర్తుకువచ్చేది ఈ పోలీసు జాగిలాలే. నేర పరిశోధనలో కీలకపాత్ర వహిస్తున్న కుక్కల ఆధారంగా అనేక హత్యకేసుల మిస్టరీ వీడిపోయాయి.

శునకాలు - శిక్షణ

నేర పరిశోధనలో ఉపయోగించే శునకాలకు అధికారులు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో సి.బి.సి.ఐ.డి. విభాగం ఆధ్వర్యంలో పనిచేసే విధంగా వీటిని తీర్చిదిద్దుతారు. స్పెషల్ సెక్యూరిటీ ఫోర్సు ఆధ్వర్యంలో కూడా కొన్ని జాగిలాలు శిక్షణ పొంది ఉన్నాయి. నేరాలు జరిగిన తీరును బట్టి వీటి సేవలను వినియోగించుకుంటుంటారు. ప్రైవేటు బ్రీడు ఫారం నుంచి వివిధ రకాల జాతికుక్కలను రప్పించి, వాటికి హైదరాబాద్ అంబర్‌పేటలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

శునకాలకు వాసన పసిగట్టే గుణం సహజంగా ఉంటుంది. ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లయితే ఇవి మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇటువంటి శిక్షణ పొందడానికి మనకు కనిపించే అన్నిరకాల కుక్కలు అర్హమైనవే కానీ అల్సేషియను, డాబర్‌మెన్, లెబార్డర్ జాతులకు చెందిన కుక్కలే చురుగ్గా ఉండి ఇటువంటి శిక్షణకు పనికివస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న డాగ్‌స్క్వాడ్‌లో మూడు జాతులకు చెందిన కుక్కలే ఎక్కువగా కనిపిస్తాయి. అయితే వీటిలో అల్సేషియన్ కుక్కలే పరిశోధనకు ఉపయోగపడుతుంటాయి.

ఈ కుక్కలకు శిక్షణ ఇచ్చేవారిని మాస్టర్ అంటారు. వీరు చిన్నపిల్లలుగా ఉన్న కుక్కలను మచ్చిక చేసుకుని తమ మాటలకు అనుగుణంగా చేయడానికి తర్ఫీదును ఇస్తారు. ఎటాక్ అనగానే ఎదుటి మనిషిపైన విరుచుకుని పడతాయి. అరెస్టు అనగానే చుట్టుముట్టి ఒక్క అడుగు కూడా ముందుకు కదలనీయకుండా చేస్తాయి. ఈ శునకాలు ఎన్నో ప్రధానమైన నేరపరిశోధన కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించాయి. ఇటీవల కాలంలో పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా ఎక్కువ అవుతున్నందున వీటిని కనిపెట్టడానికి గ్వాలియర్‌లో ప్రత్యేక శిక్షణకు తరలిస్తారు.

శిక్షణలో ప్రత్యేకతలు

నేరస్తుల్ని పట్టివ్వడానికి వీలుగా శిక్షణ ఇచ్చే విధానాలను ప్రత్యేకంగా రూపొందించారు. హైద్రాబాద్‌లో ఉన్న కేంద్ర కార్యాలయంలో వైద్య, ఆరోగ్య, తెలివి పరీక్షలు జరిపి పోలీసు జాగిలాలుగా పనికివస్తాయో లేదో నిర్ధారిస్తారు. ఎన్నికైన కుక్కకు ఆరునెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అవసరం అనుకుంటే మరో ఆరునెలలు శిక్షణ పొడిగించే అవకాశం ఉంది. సాధారణంగా ఒక్కొక్క కుక్క ఒక్కొక్కరి చేతిలోనే శిక్షణ పొందేలా చూస్తారు. గుంపుగా ఇక్కడ ఇవ్వడానికి నిబంధనలు ఒప్పుకోవు. నిర్ణీత సమయంలో ఆహారాన్ని ఇస్తారు. ప్రతి కుక్కకు శిక్షకుడు ఒక పేరు పెట్టి పిలుస్తుంటాడు. పేరు పెట్టి పిలిచినప్పుడు మాత్రమే ఆ కుక్క స్పందించేలా తర్ఫీదు ఇస్తారు. వీటిని ప్రతినెలా పశువుల వైద్యుల వద్దకి తీసుకువెళ్లి పరీక్షలు చేయిస్తుంటారు.

ఆరువారాల వయసున్న జాగిలాలను ఆల్సేషియన్ డాబర్‌మెన్, లేబార్డర్, డాబర్‌మన్‌పిన్స్‌చర్ వంటి ఉత్తమ జాతుల నుంచి ఎంపిక చేసి 'డాగ్ హేండ్లర్ల' పర్యవేక్షణలో ఉంచుతారు. ఆహారం తీసుకోవడంలో నియమ నిబంధనలు, కాలకృత్యాలకు తీసుకోవలసిన సమయం, విశ్రాంతి, పరుగుపందెం వంటి వాటిపై శిక్షణ ఇస్తారు. మిలట్రీలో ఒక సైనికునికి ఏ విధమైన శిక్షణ ఇస్తారో అలా శిక్షణ ఇస్తారు. కొన్ని రకాల ప్రత్యేక వ్యాయామాలను కూడా నేర్పిస్తారు. గెటప్, సిట్, కమ్, గో, ఎటాక్ వంటి ఇంగ్లీషు పదాలకు అనుగుణంగా నడుచుకునే విధంగా ఈ జాగిలాలకు శిక్షణ ఇస్తారు. శిక్షకుల మాటలకు ఇవి ఎంతగానో స్పందిస్తుంటాయి. ఇతరులు పెట్టే ఆహారాన్ని అసలు ముట్టకపోవడం, వస్తువులను నోట కరచుకుని తీసుకురావడం, అనుమానమున్న ప్రాంతాలలో వాసన చూస్తూ వెతకడం, అడ్డంగా ఉన్న వస్తువులపై నుంచి ఆరేడు అడుగులకు పైగా ఎగరడం వంటి పనులు ఈ శిక్షణలో ఇస్తుంటారు. ఈ కుక్కల జీవన ప్రమాణం పదేళ్లు. ఒక ఏడాది వయసు నుంచి ఎనిమిదేళ్ల వయసు వరకు విధి నిర్వహణ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆడకుక్కలు ఏడాదికి ఒకసారి గర్భం దాలుస్తాయి. ఈ జాగిలాల కోసం ప్రత్యేక మెనూను కూడా రూపొందిస్తుంటారు. ఇటువంటి ఒక





కుక్కను పోషించే వ్యయంతో రెండుమూడు మధ్య తరగతి కుటుంబీకులు హాయిగా బతకవచ్చునని చెబుతారు. ఉదయం పాలు ఇస్తారు. మధ్యాహ్నం గొడ్డుమాంసం లేదా వేటమాంసంతో భోజనం పెడతారు. రాత్రి పూట కూడా ప్రత్యేకమైన ద్రవ పదార్థాలు సరఫరా చేస్తారు.

దర్యాప్తులో కీలకం

కొన్ని ప్రత్యేక కేసుల విషయంలో ఈ జాగిలాల పని విధానం, ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ శునకాలు పొందే తర్ఫీదు దర్యాప్తులో ఎంతో ఉపయోగమౌతుంది. రాష్ట్ర పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉన్న జాగిలాలు ఒకొక్క దానికి ఒక్కో కానిస్టేబుల్ పర్యవేక్షకునిగా వ్యవహరిస్తుంటారు. హైద్రాబాద్, కర్నూలు, విశాఖపట్నం, వరంగల్ రీజియన్‌లలో కూడా ఈ జాగిలాలను ఉంచుతున్నారు. ఏ నేరాన్నయినా పసికట్టడానికి కొన్ని ఆధారాలైన జాగిలాలకు అందుబాటులో ఉండాలి. నేరం జరిగిన కొన్ని గంటలలోపే వీటిని రంగంలోకి దింపినట్టయితే మంచి ఫలితాలు వస్తాయి. నేరస్తుని తాలూకు చెప్పులు, రుమాలు, టోపీ వంటివి ఏమైనా లభించినట్లయితే వాటి ఆధారంగా కూడా ఈ శునకాలు తమ ప్రతాపాన్ని చూపించగలుగుతాయి. నేరస్తులను పట్టుకోవడానికి వారు ప్రయాణించిన దారిలోనే పది పన్నెండు మైళ్లు ప్రయాణించిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. నేరస్తుడు కొంతదూరం వెళ్లిన తర్వాత ఏ వాహనమో ఎక్కి వెళ్ళిపోతే పట్టుకోవడం కష్టం అవుతుంది. విదేశాలలో ఇటువంటి కుక్కలు మంచులో కూరుకు పోయి దుర్మరణం చెందిన వ్యక్తుల శవాలను గుర్తించడంలోనూ, విమానాశ్రయాల్లో మాదక ద్రవ్యాలను రవాణా చేసేవారిని కనిపెట్టడంలో తమ ప్రతిభను చూపించిన సందర్భాలు ఉన్నాయి.

వాసన పసికట్టడం

ఒక్కో మనిషికి ఒక్కో రకమైన వాసన వుంటుంది. దానిని ఈ ప్రత్యేక జాగిలం మాత్రమే గుర్తించగలుగుతుంది. నేరం జరిగిన స్థలంలో నేరస్తునికి సంబంధించిన ఏ చిన్న ఆధారం అయినా, అతని కదలికనైనా తెలుసుకుని ఆ వాసన ప్రకారం అతను ఏ ప్రాంతానికి ప్రయాణించాడన్న విషయాన్ని తెలుసుకుంటాయి. ఒక నేలలో రకరకాల వాసనలు ఉంటాయి. వీటిలో తేడాలను కూడా ఇవి ప్రత్యేకంగా గుర్తించగలవు. ఈ వాసన ఆధారంగానే నేరస్తులను పట్టుకుని పోలీసులకు అప్పగించగలవు. నేరం జరిగిన ప్రదేశంలో నేరం చేసిన వ్యక్తి యొక్క వాసన 48 గంటల పాటు ఉంటుంది. ఆ సమయంలోనే జాగిలాలను రప్పించగలిగితే నేరస్తుని ఆచూకీ తెలుసు కోగలుగుతుంది. అడుగుజాడలు లేకపోతే నేరస్తుడిని పసికట్టడంలో విఫలం అవుతుంది.



భయంకరమైన పేలుడు పదార్థాలను ఉపయోగించినప్పుడు ఈ కుక్కలు తమ గ్రాహకశక్తికి పరీక్ష పెట్టవలసి వస్తుంది. ఒకొక్కప్పుడు ఘాటువాసన వచ్చినప్పుడు కూడా విఫలమవుతుంటాయి. ఇటువంటి సమయాలలో వీటి విశ్వసనీయతపై అనుమానాలు వ్యక్తం అవుతుంటాయి. నేర పరిశోధనలో శునకాలు పాత్ర ఎంతో విశిష్టమైనదే అయినప్పటికీ నేర నిరూపణలో వాటి సాక్ష్యానికి పరిమితమైన విలువలే ఉన్నాయి. ఈ జాగిలాలు నేరస్తులను పసిగట్టి అందుకు సంబంధించిన క్లూలు మాత్రమే ఇవ్వగలవు. వీటి ఆధారంగా కేసులో రుజువులు సాక్ష్యాలను సంపాదించాలి. ఒకొక్క సారి సాక్ష్యం ఉన్నప్పటికీ కేసులు వీగిపోయే అవకాశం ఉంటుంది.



కుక్కలు తెలివిగల జంతువులే అయినప్పటికీ ఎల్లప్పుడూ వాటి సాక్ష్యాన్ని ప్రామాణికంగా తీసుకో లేమని కోర్టులో చెబుతుంటారు. శునకాలు వాసన పసిగట్టి కొన్ని ఆధారాలు చూపించినప్పటికీ కోర్టు బోనులో నిలబడి అవి సాక్ష్యం చెప్పలేవు. వాటి తరుపున వాటి శిక్షకుడు చెప్పినదే పరిగణించవలసివస్తుంది. కేవలం ఈ శునకాల సాక్ష్యం ఆధారంగా నేర నిరూపణ చేయడం కష్టమని కోర్టులు కూడా చెబుతుంటాయి.

శునకాలకూ సుదీర్ఘ చరిత్ర

అమెరికాని కనిపెట్టిన కొలంబస్ కూడా కుక్కలను వినియోగించి నట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. తనకు తోడుగా ఒక శునకాన్ని ఎప్పుడూ ఉంచుకునేవాడని చెబుతారు. క్రీస్తు పూర్వం 4000 సంవత్సరాల క్రితం ఈజిప్టులో క్యారిబెర్రిన్ రాజులు తొలిసారిగా యుద్ధంలో ఉపయోగించారు. యుద్ధరంగంలో ముందుగా కుక్కలను పంపించేవారిని చెబుతారు. స్పానిష్, ఫ్రెంచి, రోమ్, మొరాకో, యుద్ధాలలో కుక్కల పాత్ర ప్రముఖంగా ఉందని చారిత్రక ఆధారాలున్నాయి. కొన్ని దేశాల్లో కుక్కలకు యుద్ధంలో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారని చెబుతారు. 1544 సంవత్సరంలో ఎనిమిదవ హెన్రీ కుక్కలకు యుద్ధ కళల్లో శిక్షణ ఇచ్చి ఒక కుక్కల గుంపును తయారు చేశారు. వీటిలో 400 మేలైన జాతికుక్కలను స్పెయిన్ దేశానికి కానుకగా పంపించాడు. స్పెయిన్ రాజు అయిదవ చార్లెస్ ఈ కానుకకు పొంగిపోయి ఈ శునకాలను వివిధ రకాలుగా ఉపయోగించుకున్నాడు. మొదటి ప్రపంచ యుద్ధంలో సైనికుల వివిధ అవసరాల కోసం లక్షకు పైగా కుక్కలను వినియోగించారు. జర్మనీ దేశంలో మేలుజాతికి చెందిన శునకాలు యుద్ధంలో ఎంతో సేవ చేశాయి. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో రష్యా దేశం 'ట్యాంక్ బర్స్టర్' లనే జాగిలాల దళాన్ని రూపొందించింది. శత్రుదేశాలకు చెందిన యుద్ధట్యాంకులను ఛేదించడానికి ఈ దళంలో కుక్కలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఎంపిక చేసిన జాగిలం వీపుకు పేలుడు పదార్థాలతో కూడిన కిట్‌ను అమర్చేవారు. ఆ జాగిలం తిన్నగా శత్రుదేశ యుద్ధట్యాంకు కిందకు వెళ్లేది. ఆ సమయంలో ప్రత్యేక ఏంటెనా సాయంతో జాగిలం వీపుపైన ఉన్న పేలుడు పదార్థాన్ని పేల్చేవారు. దీంతో జాగిలం నామరూపాలు లేకుండా అయిపోగా టాంకు కూడా పేలిపోయి విపరీతమైన నష్టం కలిగేది. ఈ విధంగా జాగిలాల త్యాగంతో ఎన్నో యుద్ధటాంకులు నామరూపాలు లేకుండా అయిపోయాయి.

మన దేశంలో, రాష్ట్రంలో....

బ్రిటీష్‌కాలంలో 1922 నుంచి జాగిలాలను ఉపయోగిస్తున్న దాఖలాలు ఉన్నాయి. కలకత్తా, పాండిచ్చేరి ప్రాంతాల్లో ఆయుధకర్మాగారాల వద్ద కాపలాగా కొన్ని జాగిలాలను ఉపయోగించారు. యుద్ధంలో చనిపోయిన సైనికుల శవాల జాడలను తెలియజేయడానికి మాత్రమే ఈ శునకాలను ఉపయోగించేవారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బ్రిటీష్‌వారి విధానాలు కొన్ని కొనసాగాయి. 1952లో నేర పరిశోధనలో జాగిలాల ఉపయోగం దక్షిణ భారతదేశంలో ప్రారంభమైంది. 1962లో ఈ విభాగం నాలుగు జాగిలాలతో మన రాష్ట్రంలో ప్రారంభమయ్యింది.

కుక్కలను నేర పరిశోధనలో వినియోగించడంలో అంతర్జాతీయ ప్రమాణాలు నిర్ధారించడానికి కెన్నెల్‌క్లబ్ ఆమోదం పొందాలి. అటువంటి ఆమోదం పొందిన కార్‌వాన్, రాజుపాళెం అనే రెండు జాతి కుక్కలను మన రాష్ట్రంలో ఉపయోగించేవారు. స్వదేశీ జాతులైనప్పటికీ ఇవి ఎంతో శక్తివంతమైనవి, చురుకైనవి అనే పేరు ఉంది. అయితే నేర పరిశోధనలో విదేశీ జాతుల పట్ల మోజు పెరగడంతో స్వదేశీ శునకాల వినియోగం మన రాష్ట్రంలో తగ్గిపోయింది.

జాగిలాలవ్యాపారం

జాగిలాలకు ప్రాధాన్యత పెరిగిపోవడంతో వీటి వ్యాపారం కూడా లక్షలాది రూపాయలు చేతులు మారుతూ జరుగుతోంది. చాలామంది జాతి జాగిలాల

వ్యాపారాలను చేస్తున్నారు. చెన్నయ్‌లో 'కెన్నెల్‌క్లబ్ ఆఫ్ ఇండియా' పేరుతో ఒక సంస్థ ఉంది. దానికి అనుబంధంగా వివిధ రాష్ట్రాలలో 19 క్లబ్‌లు ఏర్పాటయ్యాయి. వివిధ జాతుల కుక్కలు, వాటి పుట్టు పూర్వోత్తరాలు, వంశవృక్షం మొదలైనవన్నీ ఈ క్లబ్‌లో అందుబాటులో ఉంటాయి. కుక్కలను ఉత్పత్తి చేసే బ్రీడింగ్ ఫారమ్స్ ఈ క్లబ్బులలో పేర్లు నమోదు చేసుకుంటాయి. ఈ క్లబ్ ప్రతినెలా ఒక పుస్తకాన్ని ప్రచురిస్తుంది. ఇందులో అన్ని రకాల కుక్కల వివరాలు ఉంటాయి. ఈ క్లబ్‌లు 'డాగ్‌షో' లను ఏర్పాటు చేస్తుంటాయి.

కుక్కల ధరలు వింటుంటే ఒకోసారి ఆశ్చర్యం కలుగుతుంది. రూ.5 వేలునుంచి రూ.లక్ష వరకూ ధర పలుకుతుంది. అంతర్జాతీయంగా పేరు పొందిన 'జర్మన్ షెపర్డ్' ఖరీదు నాలుగు లక్షల డాలర్ల ధర పలుకుతుందంటే ఎవరైనా ఆశ్చర్యపోవలసిందే.

బెంగుళూరులో ఉన్న 'యశోభవ్' అనే సంస్థ వద్ద ఎప్పుడూ 150కి తక్కువ కాకుండా మేలుజాతి శునకాలు ఉంటాయి. ఇక్కడ వ్యాపారం లక్షల్లో ఉంటోంది. కెన్నెల్ క్లబ్ పేరుతో రాష్ట్రంలో కూడా అనేక క్లబ్‌లు పనిచేస్తున్నాయి. కుక్కలను పెంచుకోవడం చాలామంది ఫ్యాషగా చూస్తుంటారు. రాజకీయ నాయకులు, సినీనటులు, పరిశ్రమల యజమానులు, పారిశ్రామిక వేత్తలు మొదలైనవారు ఖరీదైన కుక్కలను కొనడంలో ఉత్సాహం చూపిస్తుంటారు. ఈ విధంగా కుక్కల వ్యాపారం చేసేవారు కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్నారు.

ప్రజలకు అవగాహన అవసరం

జాగిలాల ద్వారా నేర పరిశోధన సజావుగా సక్రమంగా జరగడానికి ప్రజలకు ఎంతో అవగాహ న ఉండాలి. ఈ విషయంలో నేరస్థలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వాసన పోకుండా నివారించవలసిన చర్యలను తీసు కుంటే ఎంతో బాగుంటుంది. చాలా సందర్భా లలో నేరస్థలాన్ని చిన్నా భిన్నం చేయడం వల్ల నేరస్తుల ఆచూకీ తెలియడం కష్టమౌతుంది.

నేరం జరిగిన ప్రదేశంలో వస్తువులను ఏ మాత్రం కదిలించ కూడదు. అలా కదిలించినట్లయితే వాతావరణంలో మార్పులు వచ్చి వాసన దిశ మారిపోతుంది. జాగిలాలపైన ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ఇవి తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించలేవు. హత్యకు గురైన వ్యక్తి శరీరం నుంచి వచ్చిన రక్తం వాసన హంతకుడి శరీరానికి కూడా చుట్టుకుని ఉంటుంది. హత్యస్థలంలో ఈ వాసన చూసిన జాగిలాలు హంతకుడ్ని వెతుక్కుంటూ వెళుతుంటాయి. నేరస్థలంలో ఇటువంటి ముఖ్యమైన ఆధారాలు చెదిరిపోకుండా చెరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటే క్లిష్టతరమైన కేసులు కూడా ఈ జాగిలాల కారణంగా పరిష్కారం అవ్వవచ్చు. సాధారణంగా ఉదయం 8 గంటల లోపు సాయంత్రం 5 గంటల తర్వాత ఈ జాగిలాలను ఉపయోగించినట్లయితే మంచి ఫలితాలు వస్తుంటాయి. ఆ సమయంలో హత్య జరిగిన ప్రాంతాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించవలసిన అవసరం ఉంది. ఆ సమయంలో వాతావరణం చల్లగా ప్రశాంతంగా ఉంటుంది. వాసన పసికట్టడానికి వీలుగా ఉంటుంది. ఎండవేడిమి పెరిగి మధ్యాహ్న సమయం అయినట్లయితే కొన్ని ఆధారాలు పోతాయి. వేడికి వాసనలు కూడా మారిపోయే ప్రమాదం ఉంది. పట్టణ ప్రాంతాల్లో కన్నా పల్లె ప్రాంతాల్లో ఈ కుక్కలు తమ విధి నిర్వహణ సక్రమంగా చేయగలవని నిరూపణ అయింది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన తక్కువ ఉంటుంది. వీరు ఆధారాలు పోకుండా కాపాడవలసి ఉంటుంది. నేర పరిశోధనలో శునకాలను ఉపయోగించి నప్పుడు ఏదో ఆధారం లభించే వరకూ ఇతర పద్ధతులను వినియోగిం చారు. అందువల్ల ఇవే కీలకమైన ఆధారాలుగా ఉంటాయి. ప్రజలు ఈ విషయంలో ఎంతో అప్రమత్తం గా ఉండవలసిన అవసరం ఉంది. వయసు పెరిగే కొద్ది ఈ జాగిలాల్లో చురుకుదనం కాస్త తగ్గిపోతుంది. అందు వల్ల ఇందుకు తగిన విధంగా నేరస్థలంలో నేరాలకు సంబంధించిన ఆధారాలు పోకుండా జాగ్రత్త వహించ వలసిన అవసరం ఉంది. ❖



శునకాలు ఛేధించిన నేరాలు - ఘోరాలు

1982 మే 19న గోపురపు సుబ్బారావు అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. భద్రాచలం నుంచి విజయవాడకు రూ.36 వేల నగదుతో బస్సులో బయలుదేరిన బస్సుడ్రైవర్ అబ్దుల్ బషీర్ కండక్టరుతో కలసి సుబ్బారావు దాడిచేసి కత్తితో పొడిచి చంపి గోదావరినదిలో విసిరి వేశాడు. అయితే శవం వంతెనకు తగులుకుని ఉండిపోయింది. రంగంలో దిగిన జాగిలం బస్సులో అంటిన హతుని రక్తం మరకల ఆధారంగా బస్సులో హత్య జరిగిందని నిర్ధారణ చేయగా ఇందుకు బాధ్యులైనవారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

భార్యతో సినిమాకు బయలుదేరిన హనుమంతరావు అనే వ్యక్తి తన భార్య కమలమ్మను దేవదాసు అతని మిత్రులు బలవంతంగా ఎత్తుకుపోయి హత్య చేశారని ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసు జాగిలాలు రంగంలోకి దిగగా భార్యపై అనుమానంతో హనుమంతరావే హత్య చేశాడన్న విషయం బయటపడింది. పోలీసు కుక్కలు రంగంలోకి దిగి హనుమంతరావునే నిందితుడిగా గుర్తించాయి. మల్కాపురంలో మైనర్ బాలికను హత్యచేసి పడవేయడంతో రంగంలో దిగిన శునకాలు వాసన చూసి నేరస్తుడ్ని పట్టిచ్చాయి. విశాఖపట్నం విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం తిమ్మాపురం వద్ద మంత్రగాడు అనే నెపంతో జట్లయ్య అనే వ్యక్తిని కొంతమంది హత్య చేశారు. హంతకుడు వదిలి పెట్టిన ఆధారాలను బట్టి అదే గ్రామానికి చెందిన వ్యక్తులని తెలియడంతో వారిని అరెస్టు చేశారు. 1984 సెప్టెంబర్ 17న మెదక్‌జిల్లా చిట్యాల గ్రామంలో సత్తెమ్మ అనే స్త్రీ కొడవల గాయాలతో మృతి చెందిన సంఘటన పోలీసు జాగిలాల జోక్యంతో పరిష్కారం అయింది. ఆమె శరీరంపై నగలు మాయమవడంతో నగల కోసం హత్య జరిగిందని మొదట భావించారు. అక్కడ వాసన, రక్తం మరకల ఆధారంగా పోలీసు జాగిలం అదే గ్రామంలో ఉన్న శివయ్య అనే వ్యక్తి ఇంటి ముందు ఆగడంతో పోలీసులు అతడ్ని అరెస్టు చేశారు. అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తే ప్రతిఘటించగా ఈ హత్య చేశానని శివయ్య నేరాన్ని అంగీకరించాడు. విజయనగరంలో లాడ్జిలో ఆరుగురు వ్యక్తులు హత్యకు గురైన సంఘటనలో ఈ జాగిలాలు ఆధారంగానే నేరస్తులు దొరికిపోయారు. ఇటీవల కాలంలో నేరాలు జరిగిన ప్రతిసారీ జాగిలాలను వినియోగించే కార్యక్రమం జరుగుతోంది. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో నేరం జరిగినా నైపుణ్యం కలిగిన పోలీసు జాగిలాలను ప్రత్యేక వాహనాల్లో తరలిస్తుంటారు. ఒకోసారి విమానాల్లో కూడా ఇవి ప్రయాణిస్తుంటాయి. హత్యలు జరిగిన సమయంలో 80% కేసుల్లో ఈ జాగిలాల సాయాన్ని తీసుకుంటున్నారు. వీటి ఆధారంతో జైలు శిక్షలు, మరణశిక్షలు దాఖలు అయిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. రాష్ట్ర పోలీసు చరిత్రలో కుక్కల ద్వారా క్లూ లభించి పరిష్కారం అయిన కేసులు ఎన్నో ఉన్నాయి. ఇటీవల కాలంలో డాగ్‌స్క్వాడ్‌ను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గెలుపెవరిది?

శిరంశెట్టి కాంతారావు

మిత్రులారా! ఈ రోజు నుండి సరిగ్గా పదోరోజున మన కర్మాగారంలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో మమ్మల్ని గెలిపించి నట్లయితే కర్మాగారం డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ కాకుండా అడ్డుకుంటాం. మంచి వేజ్ రివిజన్ చేస్తాం. కాబట్టి మీరంతా మా పావురం గుర్తు మీద ఓటేసి మమ్మల్ని గెలిపించాలని కోరుతున్నాం" అంటూ గేట్ మీటింగ్ ముగించాడు పావురం గుర్తు యూనియన్ అధ్యక్షుడు సారథి.

"ఏందే? మూర్తన్నా! తిప్పి, తిప్పి కొడితే యాభైమంది కార్యకర్తలు కూడా లేని పావురం గుర్తోళ్ళు మనకంటే ముందు గేటు మీటింగ్ పెట్టి చెబుతుంటే.. రికగ్నేషన్‌లో ఉన్నాళ్ళం. ఎమ్.ఎల్.ఎ. మనుషులం. మేనేజ్‌మెంట్‌లో 'ఫర్' ఉన్నాళ్ళం. మనమేందే! ఇట్ల దేబిరించుకుంట కూర్చునుడు" క్యాంటీన్‌లో పోగైన పిల్లి గుర్తు యూనియన్ కార్యకర్తల్లో ఒకడైన ఫిట్టర్ తాతారావు అన్నాడు అధ్యక్షుడు మూర్తితో

రెండ్రోజులాగండ్రాబై! ' ఆ పావురం గుర్తుగాళ్ళదేముందిలే. గేట్ మీటింగ్‌లు చెప్పుడేగద వాళ్ళు జేసేది. గేట్ మీటింగ్‌లు చెప్పగానే ఓట్లు రాల్తాయా? వాతావరణం కొంచెం వేడెక్కనివ్వండి చూద్దాం" జరదాపాన్ దీసి నోట్లో పెట్టుకుంటూ అన్నాడు మూర్తి.

"అద్సరేగాని, ఈ కాంటా గుర్తోళ్ళేందన్నా! మన్నుదిన్న పాములెక్క మనకన్నా మబ్బగున్నరు!" టీ తాగుతూ అన్నాడు పంబ్లర్ శంకర్.

''అరేబై! ఆ కాంటాగుర్తోళ్ళనంత తక్కువంచనా ఎయ్యకండి. మనకెమెల్లే ఉంటే, వాళ్ళకు ఎం.పి. ఉన్నాడు" అన్నాడు జనరల్ సెక్రటరీ రంగా.

"సర్లే ఆగండి. నాల్రోజులైతే, సీనేంటో అర్థమౌతుంది" అంటూ లేచాడు మూర్తి.

"ఏమైనా సరే, ఈసారి జి.యస్. పోస్ట్ మా వాళ్ళకే ఇవ్వాలి. లేకుంటే లెక్కలే తేడాలొస్తాయ్." కాంటా గుర్తు యూనియున్ ఆఫీస్‌లో సమావేశమైన కార్యకర్తల మీటింగ్‌లో కుండ బద్దలుకొట్టినట్టు అన్నాడు షబ్బీరలి.

"మళ్ళీ కొత్త ఫిటింగేంద్రాబై! ఆ ట్రెజరర్ పోస్టెప్పుడు మీకేగా" అన్నారు ప్రెసిడెంట్ రాఘవరావు, జనరల్ సెక్రటరీ నాయుడు.

"హమేషా మాకా ట్రెజరర్ పోస్టెప్పుడు గుత్తనా? ఈ సారి జి.యస్. పోస్ట్ ఇయ్యాల్సిందే" తెగేసినట్టు అన్నాడు షబ్బీరలి.

"ఎం.పి.గారు ఊళ్ళోకి రానీ మాట్లాడదాం. ఏమైనా ఈసారన్నా ఏదో విధంగా మనం గెలవకపోతే ఆయన మన ముఖం గూడా చూడడు. మనం, మనం తన్నుకుంటు కూర్చుంటే... 'సందట్లో సడేమియా' అన్నట్టు ఆ పావురం గుర్తోళ్ళు గెలుస్తారేమో చూడండి" అన్నాడు రాఘవరావు షబ్బీరలిని హెచ్చరిస్తున్నట్టుగా.

* * *

ఓటరు లిస్ట్‌లో ఉన్న పేర్లు చదువుతూ ఎవరెవరు ఏ యూనియన్‌లో ఉన్నారో లెక్కిస్తున్న వారితో సారథి రాజు ఇద్దరూ.

"ఒక్క విషయం గుర్తుంచుకోండి. మనలాగే మిగతావాళ్ళు కూడా ఇలాగే లెక్కలేసుకుంటారు. ఎవరైనా, న్యూట్రల్ క్యాండేట్స్ మీదనే గురిపెడతారు. అవతలి వాళ్ళు గెలుపు కోసం ఎంతకైనా తెగిస్తారు. మనం చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. మాస్ క్యాంపెయిన్ కన్నా వ్యక్తిగత ప్రచారం మీద దృష్టి పెట్టాలి" అన్నారు.

* * *

" నా కాన్‌స్టెన్సీలో, నా ఊళ్ళో ఉన్న ఫ్యాక్టరీలో మన యూనియన్ గెలిస్తేనే మన పలుకుబడి నిలబడేది. మనమీసారికూడా ఆ ఎం.పి.గాడి వర్గాన్ని మట్టిగరిపించాలి. ఖర్చెంతైనా ఫర్వాలేదు. ఐతే నేను అనుకోకుండ ఫారిన్ పోతున్న. అంతా మీరే జూసుకోవాలి. అంతగా మీకేదన్న అవసరమొస్తే మా అల్లుణ్ణి కలవండి" అంటు పిల్లి గుర్తు యూనియన్ కార్యకర్తలను కూర్చోబెట్టి కర్తవ్యబోధ జేశాడు అధికార పార్టీ ఎమ్.ఎల్.ఎ. ఏడుకొండలు.

"ఆ పావురం గుర్తోళ్ళ జోలికి బొయ్యి అనవసరంగా చికాకులు తెచ్చుకునేదానికన్నా... కాంటా గుర్తోళ్ళల్లోనే

గండి కొట్టాలి" అన్నాడు ఇంకో కార్యకర్త మొగిలి.

"ఔను, కాంటాగుర్తు వాళ్ళల్లోనే మందుగాళ్ళని, డబ్బుకాశపడే వాళ్ళను పట్టుకోండి. మీ పని తేలి కౌతుంది." అంటు ఎమ్.ఎల్.ఎ లేచి అవతల అర్జంట్ పనుందని వెళ్ళిపొయ్యాడు.

* * *

"చూడు రాఘవరావు! పోయినసారి మనం ఓడిపోయి ఆ ఎమ్.ఎల్.ఎ. గాడి ముందు చేతగాని వాళ్ళలా నిలబడ్డాం. ఈ సారి మీ రెవరెవర్ని కలుస్తారో! ఏంజేస్తారో! ఎంత ఖర్చు పెడతారో మీ ఇష్టం. సెంటర్లో పవర్‌లో ఉన్న మనం, మనూళ్ళో ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ ఫ్యాక్టరీలో గెలవలేదంటే సిగ్గు పోతుంది. అందుకే ఇంత గట్టిగా చెబుతున్నా ఈ సారి మనగెలుపు మిస్సవ్వగూడదు" అంటూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో మకాం బెట్టి కార్యకర్తల్ని పిలిపించుకున్న ఎం.పి.చౌదరి సీరియస్‌గా చెప్పాడు.

"ఔన్సార్! నిజమే. కాకపోతే మన ప్రభుత్వమే ఫ్యాక్టరీని ప్రైవేట్ వాళ్ళకి అమ్మేస్తానంటోందని కార్మికులంతా మన మీద కోపంగా ఉన్నారు. దీనికితోడు పావురం గుర్తు వాళ్ళు ఆ విషయాన్ని పదే పదే కార్మికుల్లో ప్రచారం జేస్తున్నారు." చెప్పాడు రాఘవరావు

"మన ప్రభుత్వం గాబట్టే కంపెనీ మూతబడకుండ ఏదో ఒక ప్రైవేట్ సంస్థకు అమ్మైనా కంపెనీని నడిపించాలని చూస్తుంది. ఆ సంగతి కార్మికుల్లో మీరు సరిగా ప్రచారం చెయ్యలేకపోతే మీరంతా ఎందుకు? దండగ." కటువుగా మాట్లాడాడు ఎం.పి. చౌదరి.

"ఇక నుండి మీరు చెప్పినట్టే చేస్తాం సార్! " అన్నారు అక్కడ చేరిన కార్యకర్తలంతా.

* * *

ఎన్నికలు వారం రోజుల్లో కొచ్చేశాయి.

అనుకున్న ప్రకారం పావురం గుర్తువాళ్ళు, ఇద్దరిద్దరు చొప్పున ప్రతి కార్మికుడి ఇంటికెళ్ళి "ఫ్యాక్టరీ డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ అడ్డుకోవాలన్నా... మంచి వేజ్ రివిజన్ జరగాలన్నా, కార్మికులకు నాల్గు పైసలు రావాలన్నా మాకు ఓటెయ్యండి" అంటూ ప్రచారం చెయ్యసాగారు.

"మీకే పనిగావాలన్నా ఎమ్.ఎల్.ఎ. గారి ద్వారా చేయించి పెడతాం. కంపెనీ డిజ్‌ఇన్వెస్ట్‌మెంట్ ఆక్కపోతే మేమే మా యూనియన్ పేరు మీద కంపెనీని కొని కార్మికుల భాగస్వామ్యంలో నడుపుతాం" అంటూ పిల్లి గుర్తువాళ్ళు డోర్‌పోస్టర్లతో, కరపత్రాలతో, మీటింగ్‌లతో ప్రచారం అదరగొట్టసాగారు. అది చాలదన్నట్టు అలవాటున్న కార్మికుల ఇండ్లకే క్వార్టర్ బాటిల్స్ సప్లయ్ చెయ్యడం మొదలుపెట్టారు.

"సెంటర్లో మన ఎం.పి.గారికి ఎంత పలుకుబడుందో మీకందరికీ తెల్సిందే. ఫ్యాక్టరీని ప్రైవేట్ వాళ్ళకమ్మైనా సరే మనందరి ఉద్యోగాలు నిలబెట్టాలని చూస్తున్నారు. అందుకే ఈ ఒక్కసారికి మా కాంటా గుర్తును గెలిపించి చూడండి. మీకే తెలుస్తుంది." అంటూ ప్రచారం ఉధృతం చేసి రోజుకో క్వార్టర్ బాటిల్, రెండు బిర్యాని పొట్లాలు కార్మికుల ఇండ్లకు పంపించడం మొదలు పెట్టారు. ఇంకా బండ్లున్న వాళ్ళకు రోజుకు రెండు లీటర్ల పెట్రోలు కొట్టించడంతోబాటు మహిళా కార్మికులకు పట్టు చీరలు పంచిపెట్టారు.

* * *

ఫ్యాక్టరీ లోపలా, కాలనీలోనూ క్రమంగా ఎన్నికల వాతావరణం వేడెక్కింది. తాగుడు అలవాటున్న కార్మికులు ఫ్రీగా వస్తున్న మందు తాగి భార్యా, పిల్లల్ని చికాకు చేస్తున్నారు.

"పిల్లి గుర్తు వాళ్ళను చూశాం. కాంటా గుర్తువాళ్ళను చూశాం. ఈసారి మాత్రం పావురం గుర్తోళ్ళను గెలిపించి చూద్దాం. మిగతా ఇద్దరూ తోడుదొంగలే. రేపు ఏ ప్రైవేటోడో కొంటానికొస్తే చేరింత తీసుకుని నోరు మూసుకుంటారు." ఇలా రకరకాలుగా చర్చించుకుంటున్న కార్మికులు అప్పుడప్పుడే ఓ నిర్ణయానికి రాబోతున్నారు.

కంపెనీ విజిలెన్స్ రిపోర్టులో కూడా "ఈసారి పావురం గుర్తు గెలుస్తుంది" అని వచ్చింది.

ఇదంతా చూస్తున్న పిల్లి గుర్తు వాళ్ళకు, కాంటా గుర్తు

వాళ్ళకు కంటి మీద కునుకు లేకుండా పోయింది.

“ఒక్కసారి ఆ పావురం గుర్తు వాళ్ళు గెలిచారంటే ఇంతే సంగతులు, ఇంక మనకెవ్వరికీ పుట్టగతులు లేకుండా చేస్తారు. అంతకంటే పిల్లిగుర్తు వాళ్ళు గెల్చినా ఫర్వాలేదుగానీ, ఎట్టి పరిస్థితుల్లోనూ పావురం గుర్తువాళ్ళు మాత్రం గెలవగూడదు. దానికోసం మనం ఏంజేస్తే బావుంటుందో మీరే చెప్పండి” యూనియన్ ఆఫీస్‌లో తన చుట్టూ చేరిన కార్యకర్తల్ని పేరు పేరున అడిగాడు రాఘవరావు.

ఎవరి ఆలోచన వాళ్ళు చెప్పారు.

అందరూ చెప్పింది విన్న రాఘవరావు తనకు అత్యంత నమ్మకస్తులైన ఇద్దరు ముఖ్య కార్యకర్తల్ని పక్కకు పిల్చుకుపోయి, రహస్యంగా ఏదోచెప్పి, డబ్బులు తీసి ఇస్తూ... “జాగ్రత్తో పకడ్బందీగా పని జరగాలి” అన్నాడు.

“నువ్వింతగనా చెప్పాల్నా అన్నా! చూడు ఎలా చేస్తామో” అన్నారా ఇద్దరు నమ్మకంగా. ఎవరికి చెప్పేవి వాళ్ళకు చెప్పి పంపించిన రాఘవరావు, జి.యస్. నాయుడితో ఏదో విషయం మీద చాలా సేపు లోతుగా చర్చించాడు.

“మూర్తన్నా! పరిస్థితి చూడబోతే ఈసారి పావురం గుర్తోళ్ళు ఊపేసేటట్టే ఉంది. ఇక ఆ కాంటా గుర్తోళ్ళయితే పుల్లుగ ఖర్చు బెడుతుండ్రు. లేడీసందరికి పట్టు చీరలు పంచిండ్రు. మనం గూడ ఏదో ఒకటి చెయ్యకుంటే చాలా కష్టం” అన్నాడు పిల్లి గుర్తు కార్యకర్తల్లో ఒకడైన స్వీపర్ సామేలు.

“చేద్దాంబై!” అంటు కార్యకర్తలకు ధైర్యం జెప్పి పంపించిన మూర్తి మిగతా ఆఫీస్ బేరర్లతో కలిసి ఎమ్.ఎల్.ఎ. అల్లుడి ఇంటికి చేరుకున్నాడు.

* * *

ఎన్నికలింకా మూడు రోజులున్నాయనగా, సాయంత్రం...పావురం గుర్తు ప్రెసిడెంట్ సారధి, జి.యస్. రాజులు స్కూటరేసుకుని, కాలనీ బైట సొంత ఇళ్ళల్లో ఉండే కార్మికుల్ని కలవడానికి బయలు దేరారు.

ఏ ఇంటికి వెళ్ళినా “అన్నా! ఈ సారి గెలుపు మీదేనే” కార్మికులంతా భరోసా ఇవ్వసాగారు.

మర్యాద కోసమైనా కలవాలి కాబట్టి సారధి, రాజులిద్దరు మిగతా యూనియన్ల కార్యకర్తల ఇండ్లకు కూడా వెళ్ళసాగారు...అలా వెళ్ళిందే ఆలస్యం, వాళ్ళకోసమే ఎదురుచూస్తున్న వాళ్ళలా కాంటా గుర్తు రాఘవరావు నమ్మకస్తులిద్దరూ “అన్నా! రాండ్రన్నా! కూర్చోండ్రే!” అంటు కూర్చీలేసి కూర్చోబెట్టారు. బిస్కట్లు, కూల్‌డ్రింక్స్ తెచ్చి ముందు పెట్టారు. మొహమాటం కొద్ది కాదనలేక బిస్కట్లు తిని, డ్రింక్స్ తాగుతున్న వాళ్ళతో “ఏమైనా ఈసారి మా కంటే మీకే ఎక్కువ అవకాశాలు కన్పిస్తున్నాయే” అంటు మాటలు చెప్పసాగారు.

“సరేభాయ్! వెళ్ళొస్తాం మరి, చాలా పొద్దుపోయింది” అంటు బైట పడ్డారు సారధి, రాజులు.

వాళ్ళట్లా వెళ్ళగానే “అన్నా! మా ఇంటికిప్పుడే సారధి, రాజులొచ్చి పొయ్యిండ్రే. నువు చెప్పినట్టే ఆ బిస్కట్లు తినిపించి, కూల్ డ్రింక్స్ తాగించిన” అంటు రెండు చోట్ల నుండి రాఘవరావుకి ఫోన్లొచ్చాయి. ఆ ఫోన్లు రిసీవ్ చేసుకున్న రాఘవరావు ముఖంలో రంగులు మారుతుంటే, శబ్దం లేకుండా వస్తున్న అతని నవ్వు చూసినవాళ్ళకెవరికైనా కోళ్ళ గూట్లో దూరిన జంగుపిల్లి గుర్తుకు రాక మానదు.

వెంటనే రాఘవరావు కంపెనీ డాక్టర్‌కి ఫోన్ చేసి “డాక్టర్ సాబ్! మన ప్లాన్ గ్రాండ్ సక్సెస్. వాళ్ళిద్దరూ ఏ క్షణంలోనైనా హాస్పటల్‌కి రావచ్చు. ఆ తరువాత కథంతా మీ చేతుల్లో ఉంది. మనం అనుకున్నట్టు వాళ్ళిద్దరూ ఎన్నికలైన తర్వాత హస్పటల్ నుండి డిస్‌ఛార్జి అవ్వాలి.”

“.........”

“తప్పకుండా! మీరింత సహాయం చేశాక, ఆ మాత్రం చెయ్యలేమా!? వెంటనే ఎం.పి. గార్కిచెప్పి, మీ అల్లుడికి నిమ్సులోనే పోస్టింగేయిద్దాం సరేనా!” అన్నాడు రాఘవరావు.

తిరిగి, తిరిగి రాత్రి పదిగంటలకు ఇండ్లకు చేరుకున్న సారధి, రాజులకు రాత్రి రెండు గంటల నుండి వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. తెల్లవారుజామున నాలుగ్గంటలకల్లా వాళ్ళ పరిస్థితి సీరియస్‌గా మారిపోయింది. అప్పటికప్పుడు ఆ ఇద్దర్నీ తీసుకువెళ్ళి కంపెనీ హాస్పటల్లో అడ్మిట్ చేశారు. వాళ్ళకోసమే ఎదురుచూస్తున్న డాక్టర్ ‘ఫుడ్ ఫాయిజనింగ్’ కేసుకింద నమోదు చేసుకొని వెంటనే గ్లూకోజ్ పెట్టి నానా హంగామా చేశాడు. వైద్యం చేస్తూనే ఉన్నా వాళ్ళిద్దరూ కోమాలోకి వెళ్ళిపోయారు.

ఆఖరి అస్త్రంగా కాంటా గుర్తువాళ్ళు ఎం.పి.గారి బామ్మర్ది నిమ్మతోటలో క్యాంప్ ఏర్పాటుచేసి పట్టుకొచ్చిన కార్మికులకు మందు, విందు ఏర్పాటు చేస్తే.. దానికి పోటీగా పిల్లిగుర్తువాళ్ళు ఎమ్.ఎల్.ఎ. షడ్డకుడి ఫాం హౌజ్ లో క్యాంప్ ఏర్పాటుచేసి మందు, విందుతో పాటు బ్లూఫిల్మ్ సి.డి.లేశారు. ఎలక్షన్ రోజు. పిల్లిగుర్తు వాళ్ళు, కాంటాగుర్తువాళ్ళు కూడా ఎలక్షన్ జరుగుతున్న కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు టెంట్లు, కుర్చీలు, కటౌట్లు ఏర్పాటుచేశారు. ఆ టెంట్ల కింద కార్మికులే కాకుండా ఎం.పి, ఎమ్.ఎల్.ఎ. తాలూకు ఊరి పార్టీ జనం కూడా వచ్చి చేరారు. వచ్చిన వాళ్ళందరికి ‘టీ’ లు టిఫిన్లు టెంట్ల కిందికే వచ్చేలా ఏర్పాట్లు చేశారు.

పావురం గుర్తు వాళ్ళు రోడ్డు పక్క నున్న రావిచెట్టు కింద మకాం వేశారు.

ఖచ్చితంగా ఎనిమిదిన్నరకు పోలింగ్ మొదలైంది.

బందోబస్తుకొచ్చిన పోలీసులు గుంపులు, గుంపులుగాచేరి ఏవేవో మాట్లాడుకుంటున్నారు. పోలింగ్‌స్టాఫ్‌కి, పోలీస్ వారికి, మధ్య మధ్యలో వచ్చిపోయే ప్రెస్ వాళ్ళకి కావాల్సిన ఏర్పాట్లు చూస్తూ పర్సనల్ డిపార్టుమెంటంతా హడావిడిగా తిరుగుతోంది.

పిల్లి గుర్తువాళ్ళు, కాంటా గుర్తు వాళ్ళు క్యాంపుల్లో ఉంచిన కార్మికుల్ని నేరుగా అక్కున్నుండే పోలింగ్ బూత్‌కి తీసుకురావడం మొదలుపెట్టారు. అదీ చాలా జాగ్రత్తగా తడవకో ఇద్దరి చొప్పునే బూత్‌లోకి పంపించసాగారు. ఆ ఇద్దర్లో ఒకడు వాళ్ళ యూనియన్‌కి చెందిన పక్కా కార్యకర్తకాగా, రెండో వాడు న్యూట్రల్ క్యాండెట్. ఆ న్యూట్రల్ క్యాండెట్ తన వెంట వచ్చిన పక్కా కార్యకర్తకు కన్పించేలా వాళ్ళ గుర్తు మీద ఓటెయ్యాలి. ఆ విధంగా పక్కా ఏర్పాట్లతో ఓట్లేయించుకుంటున్న పిల్లి గుర్తువాళ్ళకు, కాంటా గుర్తు వాళ్ళకు ఎన్నెన్ని ఓట్లు పడుతున్నాయో ఇట్టే తెలిసిపోతున్న కొద్దీ వాళ్ళకు టెన్షన్ పెరగసాగింది.

నాయకులు లేని పావురం గుర్తు కార్యకర్తలు గెలుపు మీద ఆశ వదులుకుని వాళ్ళ ఓట్లు వాళ్ళు పోల్‌చేయించుకుంటూ ప్రశాంతంగా తిరగసాగారు.

పోలింగ్ టైం అయిపోవస్తున్న కొద్దీ పిల్లి గుర్తు, కాంటా గుర్తు పైకి మాత్రం గెలుపు మాదే అన్నట్టు ధీమాగా తిరుగుతూ... ఇంకా ఎవరెవరు ఓట్లెయ్యలేదో తెలుసుకుని వాళ్ళకోసం స్కూటర్ల మీదా కార్లమీదా వేట మొదలుపెట్టారు.

కొందరు కార్మికులు ఎవరికీ దొరక్కుండా దోబూచులాడుతూ “ఎవరు ఎక్కువిస్తే వాళ్ళకు ఓటేస్తాం” అంటు సంకేతాలు పంపసాగారు. దాంతో ఇక తప్పదన్నట్టు పిల్లి గుర్తు, కాంటా గుర్తు వాళ్ళు కూడా, వాళ్ళడిగిందానికి ఒప్పుకుని ఓట్లేయించుకోసాగారు.

పిల్లిగుర్తు ముఖ్య కార్యకర్తల్లో ఒకడైన కాశిరెడ్డి తనకీసారి పోస్ట్ కావాలని పట్టుబట్టి మూర్తివాళ్ళతో గొడవపడ్డా పోస్ట్ ఇవ్వకపోవడంతో “ఎలాగైనా యూనియన్‌ని దెబ్బగొట్టి నేనేంటో చూపించాలి” అనుకొని సెల్‌ఫోన్లో కాంటా గుర్తు రాఘవరావుని కాంటాక్ట్ చేశాడు.

వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకున్న రాఘవరావు ఫోన్లోనే అన్ని విషయాలు మాట్లాడి కాశిరెడ్డిని ఓటెయ్యడానికి రమ్మన్నాడు. కాశిరెడ్డి పోలింగ్‌బూత్‌కి రాకముందే “కాశిరెడ్డి ఓటెయ్యడానికి కొచ్చినప్పుడు వాళ్ళ పిల్లి గుర్తు ఏజెంట్‌ను ఓ రెండు నిమిషాలు ఏదో విధంగా బైటికి వెళ్ళేలా చూడు” అంటు తమ పోలింగ్ ఏజెంట్‌కి ఉప్పందించాడు.

పిల్లి గుర్తు ఏజెంట్ బయటకెళ్ళగానే బూత్‌లో కొచ్చిన కాశిరెడ్డి బ్యాలెట్ పేపర్ తీసుకొని పోలింగ్ స్టాఫ్, పావురం, కాంటా గుర్తుల ఏజెంట్లు చూస్తుండగానే బహిరంగంగానే ‘ఠక్’ మని కాంటా గుర్తు మీద గుద్ది బాక్స్‌లో పడేసి కాంటా గుర్తు ఏజెంట్ కేసి, కన్ను గీటుతూ నింపాదిగా బైటికెళ్ళాడు.

కాశిరెడ్డి చర్యకు ఆశ్చర్యపోయిన పావురం గుర్తు ఏజెంట్ “అదేంటి! మీ గుర్తు మీద ఓటేసిపోతున్నాడు” అడిగాడు పక్కనే ఉన్న కాంటాగుర్తు ఏజెంట్‌ను.

తనకేమీ తెలియనట్టే “ఏమో! అదే నాకూ అర్థం కావట్లా” అన్నాడు కాంటా గుర్తు ఏజెంట్.

* * *

కౌంటింగ్ హాల్లో వాతావరణం టెన్షన్‌గా తయారైంది. పావురం గుర్తు వాళ్ళు గెలవటంలేదని మొదటే తేలిపోవడంతో వాళ్ళు నిశ్చింతగా ఉన్నారు. ఇక మిగిలిన రెండు యూనియన్ల వాళ్ళకు ఒక్కోఓటు లెక్కబెడుతున్నకొద్దీ చెమటలు పడ్తున్నాయి.

కాంటా గుర్తుకి ఒక్క ఓటు మెజార్టీ వచ్చింది

“రీకౌంటింగ్ జరపండి” ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ అడిగాడు మూర్తి.

రీకౌంటింగ్‌లో కూడా కాంటాగుర్తు ఒక్క ఓటు ఆధిక్యత అలాగే నిలబడింది.

ఒక్కసారిగా కౌంటింగ్ హాల్లో నుండి రోడ్డుమీదికి దూసుకుపోయిన రాఘవరావుని అరుపులు, కేకలతో చేతుల మీద లేపేశారు కాంటాగుర్తు కార్యకర్తలంతా.

ఒక్కక్షణం నిశ్శబ్దం తరువాత “ఒక్క ఓటుతో ఓడిపొయ్యాం” అని తెల్సుకున్న పిల్లి గుర్తు కార్యకర్తలు అప్పటికే మెల్లగా జారుకుంటున్న కాశిరెడ్డిని పట్టుకొని చాకిరేవులో ముతక చీరను ఉతికినట్టు ఉతికేశారు.

“కాశిరెడ్డి విషయాన్ని వెల్లడి చేసింది. ఆ పావురం గుర్తు పోలింగ్ ఏజెంటే, వాడి సంగతి చూద్దాం పదండ్రా!” అంటు కాంటా గుర్తు కార్యకర్తలంతా పావురం గుర్తు ఏజెంట్ ఇంటి మీదపడ్డారు. ఆ దౌర్జన్యానికి ఆ చుట్టు పక్కల వాళ్ళు కూడా భయంతో కకావికలైపోయారు.

ఇంతకీ గెలిచిందెవరూ...?

కార్మికులందరి ఆంకాక్షేనా..

వారందరి అభిప్రాయప్రకటన పేరిట గూండాయిజపు పెత్తందారీ యాజమాన్య తొత్తు... వెరసి...కార్మిక ప్రయోజన వ్యతిరేకమా? గెలిచిందెవరూ...?!

★

మంచి నవల బ్రతుకుతుంది

అంపశయ్య నవీన్

“ఎవర్ని కదలించినా మీకేదో పెద్ద పురస్కారం ఇవ్వబోతు న్నారని చెబుతున్నారు. యేమిటది”

‘‘నేను రాసిన ఓ నవలకు కేంద్రసాహిత్య అకాడమి వారు పురస్కారాన్ని ప్రకటించారు”

“మీరు నవలలు రాస్తారా?”

“అవును. ఆ విషయం మీకు తెలియదా?”

“మీరు రాస్తారని తెలుసు... రాస్తారంటే మీరో కవి అనుకున్నాను.”

“అంటే రాసేవాళ్ళందరూ కవులేనన్నది మీ అభిప్రాయంలా ఉంది. అవునా?”

“అంతేకదా నేనేకాదు. నాలాంటి చాలామంది రాసేవాళ్ళంటే కవులనే అనుకుంటారు”

“ఆశ్చర్యపడను. ఎందుకంటే ఇది వరకు్కాడా మీలాగే నన్ను చాలామంది కవి అనుకోవడం నాకు తెలుసు. కానీ నేను కవిని కాదు...”

“అయితే మీరేమిటి మరి?”

“నేను నవలలూ, కథలూ రాసేవాడిని. నన్ను నవలాకారుడనో కథకుడనో అనడం సబబుగా ఉంటుంది”

“నవలలు నవలలూ అనగా విన్నానే గానీ నేనెప్పుడు నవలలు చదవలేదు... మా ఆవిడ ఒకప్పుడు నవలలు బాగా చదువుతుండేది. ఇప్పుడు టీవీలొచ్చాయిగదా... ఆమె నవలలు చదవడం మానేసి టీవీ సీరియల్స్ చూస్తోంది. నవలలు చదవడం ఎందుకు మానేశావంటే నవలల్లో ఉండేదే టీవీ సీరియల్స్‌లో ఉంటుంది. నవలల్లో అయితే దృశ్యాలను ఊహించుకోవాలి. అదే టీవీ లో అయితే దృశ్యాలను చూస్తాం. పాత్రలెలా ఉంటాయో ప్రత్యక్షంగా చూస్తాం. నవలలు చదవడం వల్ల కళ్ళకు చాలా శ్రమ కల్గుతుంది. కానీ టీవీ చూస్తోంటే అంత శ్రమ అనిపించదు. ఈ కారణాల వల్ల నేను నవలలు చదవడం మానేసి టీ.వీ సీరియల్స్ చూస్తున్నానంటుంది మా ఆవిడ. అదలా ఉంచండి. నాకు కవిత్వమంటే తెలుసు. చిన్నప్పుడు సుమతీ శతకం, వేమన పద్యాలు చదువుతుండేవాడిని. ఆ పద్యాలు కొన్ని నాకు ఇప్పటికీ నోటికొస్తాయి. కానీ ఈ నవలల గొడవేమిటో నాకు తెలియదు. అసలు నవలలంటే యేమిటండీ?”

“భలే ప్రశ్న అడిగారు... ఈ.ఎమ్. ఫార్‌స్టర్ అనే ఓ నవలాకారుడు పోతున్న ఓ వ్యక్తిని పిలిచి నవలంటే యేమిటని అడిగాడట. ఆ వ్యక్తి ఇంచుమించు మీలాంటి వాడే. ఆ వ్యక్తి వెంటనే నవలంటే ఓ కథ అన్నాడట. కాస్తో కూస్తో సాహిత్యాన్ని గూర్చి అవగాహన ఉన్నా మరో వ్యక్తిని నవలంటే యేమిటండీ అని అడిగితే అతడు కొంచెం తటవటాయిన్చా నవలంటే ఓ కథలాంటిది కావచ్చునండి అన్నాడట. సాహిత్యాన్ని గూర్చి బాగా తెలిసిన మరో వ్యక్తిని నవలంటే యేమిటని అడిగితే “నవలంటే ఓ కథతో పాటు అనేక విషయాలుండే వచనప్రక్రియ.. మంచి నవలలో కథకంటే జీవితచిత్రణ ప్రధానంగా ఉంటుంది” అన్నాడట. ఈ మూడో వ్యక్తి ఇచ్చిన సమాధానంతో నేను ఏకీభవిస్తానన్నాడు. ఈ.ఎ.ఫార్‌స్టర్ చాలామంది పాఠకులు నవలంటే ఓ కథ మాత్రమే అనుకుంటారు. ఇలాంటి పాఠకులకు నవలలో చాలా మసాలాలు కావాలి. ఓ అందమైన నాయకుడు, అందమైన నాయిక, వీళ్ళిద్దర్ని విడదీసే ఓ దుష్టపాత్ర, నాయికానాయకులు విడిపోవడం, వాళ్ళ మధ్య అపార్థాలు, కొంచెం దుఃఖం, కొంచెం హాస్యం, కొంచెం సెక్స్, కొంచెం క్రైమ్... ఇలా అనేక రసాలను మేళవించి కల్పించబడిన ఓ కల్పిత కథ... ఆ కథలో అనేక మలుపులు, ఉత్కంఠ... ఓ యాంటీక్లైమాక్స్, ఓ క్లైమాక్స్ ఇవన్నీ ఉంటేనే నవలని మామూలు పాఠకులు అనుకుంటారు. ఇలాంటి పాఠకులను తృప్తిపరచడానికి కొందరు నవలాకారులు ఇవన్నీ తమ నవలల్లో ఉండేలా చూసుకుంటారు. కానీ మంచి నవలాకారులకు ఇవన్నీ అంత ముఖ్యం కాదు. వాస్తవ జీవితాన్ని చిత్రించడమే మంచి నవల లక్షణం. ఇలాంటి నవలలు చదువు తుంటే పాఠకులకు వాస్తవజీవితాన్ని చూస్తున్నట్టుగా ఉండాలి. వాస్తవజీవితాన్ని చిత్రించడంతో పాటు నవల పాఠకుల్ని ఆలోచించేట్టు చెయ్యాలి. మనచుట్టూ ఉన్న సమాజంలో ఉన్న వైరుధ్యాల్ని నవలాకారుడు చూపించాలి. సమకాలిన సమాజంలో ఒక సామాన్య మానవుడి జీవనశైలి ఎలా ఉందో నవల చూపించాలి. సమాజంలో ఉన్న ఆర్థికపరమైన హెచ్చుతగ్గుల్నీ, సాంఘికపరమైన హెచ్చుతగ్గుల్ని నవల చిత్రించాలి. అలాగే నవలలో ఉండే పాత్రల్ని చూస్తుంటే పాఠకులకు తమ చుట్టూ ఉన్న మనుష్యుల్నే చూస్తున్నట్టుగా ఉండాలి. తనను తాను చూసుకుంటున్నట్టుగా ఉండాలి. కొన్ని పాత్రలతో పాఠకుడు తాదాత్మ్యాన్ని పొందాలి. తనలోకి తాను చూసుకోవాలి. తనేమిటో తెలుసుకోవాలి. తనేమిటో తెలుసుకోవడం ద్వారా సమాజాన్ని తెలుసుకోవాలి”

“అమ్మ బాబోయ్! నవలంటే ఇంత సీరియస్ మేటరా? మా ఆవిడ చదివే నవలల్ని చూసి యేదో కాలక్షేపానికి, టైమ్ కిల్లింగ్‌కీ ఉపయోగపడే సరకనుకున్నాను”

“బాధాకరమైన విషయమేమిటంటే మీలాగే చాలామందికి నవలంటే ఈ అభిప్రాయమే ఉంది. అందుకే మనవాళ్ళు... అంటే ఆంధ్రదేశపు మేధావులు నవలనొక ఉన్నత సాహిత్య ప్రక్రియగా గుర్తించలేదు. మనవాళ్ళకు ఇప్పటికి కూడా సాహిత్యమంటే కవిత్వమే. నిజానికి కవిత్వం కంటే నవలకే ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. ఎక్కువమంది నవలలూ, కథలే చదువుతారు. సాహిత్యం ద్వారా సమాజంలో యేదన్నా మార్పు రావాలంటే అది నవలల ద్వారానే ఎక్కువగా జరగటానికి అవకాశం ఉంది. అయితే కొన్ని చవకబారు నవలల్ని చూసి నవలలన్నీ ఇలాగే ఉంటాయని కొందరు మేధావులు వాటి పట్ల చులకన భావాన్ని యేర్పరచుకున్నారు. కానీ తెలుగులో కొన్ని గొప్ప నవలలొచ్చాయన్న సంగతిని ఈ మేధావులు మరచిపోతున్నారు. ‘మాలపల్లి’, ‘వేయిపడగలు’, నారాయణరావు’, చివరకు మిగిలేది, ‘అసమర్థుని జీవయాత్ర’, ‘అల్పజీవి’, చిల్లరదేవుళ్ళు’, ‘మట్టిమనిషి’, ‘చదువు’, కాలాతీత వ్యక్తులు’ లాంటి ఎన్నో మంచి నవలలు తెలుగులో వెలువడ్డాయి”.

“ఇప్పుడు నవలల్ని ఎవ్వరూ చదవడంలేదు... నవల అంతరించి పోతుంది అని కొందరంటుండగా విన్నాను... అదెంతవరకు నిజమంటారు”

“ఇప్పుడు నవలల్ని ఎవ్వరూ చదవడం లేదు అనడం నిజంకాదు. ఇదివరకు చవకబారు నవలల్ని చదివేవాళ్ళు ఇవ్వాళ టీవీ సీరియల్స్‌కు అలవాటు పడ్డారు. మంచి నవలలు చదివే పాఠకులు ఆనాడు కొద్దిమందే. ఈనాడూ కొద్దిమందే కానీ ఈ కొద్దిమందే సమాజాన్ని ప్రభావితం చెయ్యగల్గుతారు. మంచి నవల తప్పకుండా బతుకుతుంది”. ★

మొసలి - కోతి

అనగనగా ఒక కోతి. అది చాలా మంచిది. స్నేహ స్వభావం కలది. ఓ నది ఒడ్డున నేరేడు చెట్టుమీద నివసించేది. దానికి నా అన్న వాళ్లెవరూ లేరు. ఒంటరిది. వానకు, ఎండకు తడవకుండా ఆ చెట్టు నీడనిచ్చేది. అలా రోజులు గడిచిపోతుండగా....

ఓ రోజు నదిలో ఈదుకుంటూ ఒక మొసలి నేరేడు చెట్టు దగ్గరకు వచ్చింది. కోతి దాన్ని చూసి 'హలో' అంది స్నేహపూర్వకంగా. మొసలి కూడా 'హాయ్' అంది. అప్పుడు కోతి 'ఏంటి ఇలా వచ్చావు?' అని అడిగింది.

'నాకు ఇవాళ పొద్దుటి నుంచి ఒక్క చేప కూడా దొరకలేదు. ఆకలి దంచేస్తోంది. ఏం చెయ్యాలో పాలుపోవడంలేదు' అంది.

'అవునా... నేను చేపలను తినను కదా. అందుకని నాకు ఆ విషయాలేవీ తెలియదు. కానీ_ నువ్వు తింటానంటే కనుక తియ్యటి నేరేడు పళ్లు పెడతాను' అంది. దానికి అది సరేనంది. కోతి నేరేడు చెట్టు చిటారుకొమ్మకు వెళ్లి ఊపింది. చాలా పళ్లు రాలి కిందపడ్డాయి. మొసలి వాటిని తిని ఎంతో సంతోషించింది. ఇంక అప్పటినుంచి ఆ రెండూ మంచి స్నేహితులయ్యాయి. రోజూ మొసలి నేరేడు చెట్టు దగ్గరకు వచ్చి పళ్లు తినేది. ఓ రోజు మొసలి మాటల మధ్యలో తనకు భార్యాపిల్లలున్నారని చెప్పింది. ఆ విషయం అప్పటి వరకు తనకు ఎందుకు చెప్పలేదని కోతి కాస్త బాధపడింది. కొన్ని నేరేడు పళ్లు ఇచ్చి మొసలి భార్యకు ఇవ్వమని చెప్పింది. అప్పుడు మొసలి వాటిని తీసుకెళ్లి భార్యకు ఇచ్చింది. వాటిని తిని అది ఎంతో సంతోషించింది. అప్పటి వరకు అంత తియ్యటి పళ్లను అది తిని ఎరగదు. ఆ క్షణంలో దాని మనసులో ఓ దురాలోచన కలిగింది. 'రోజూ ఆ పళ్లనే ఆహారంగా తీసుకునే కోతి మాంసం ఇంకెంత తియ్యగా వుంటుందో కదా. అలాంటి కోతిని తింటే ఎంత బావుంటుందో!' అనుకుంది. వెంటనే భర్తతో మనసులోని మాట చెప్పింది.

మొసలికి కోపం వచ్చింది. స్నేహితుడిని ఎలా తింటావు? తప్పు కదూ' అని కోప్పడింది. కానీ... దానికి ఆశ చావదు. ఓ రోజు భర్త వచ్చేసరికి జబ్బు చేసిన దానిలా పడుకుని వుంది. తనకు వచ్చిన జబ్బు తగ్గాలంటే కోతి గుండె తినమని డాక్టర్లు చెప్పారంది. పైగా తన మీద ప్రేమ వుంటే వెంటనే కోతి గుండె తీసుకురమ్మని కూడా చెప్పింది.

మొసలి గత్యంతరం లేక కోతి దగ్గరకు వెళ్లి 'నా భార్య నిన్ను భోజనానికి ఆహ్వానించింది. అంతేకాదు నిన్ను వెంటబెట్టుకుని రమ్మంది' అంది. దానికి కోతి సంతోషించింది. కానీ దిగులుగా 'నాకు ఈత రాదుగా. మరి ఎలా?' అంది. మొసలి ఓ క్షణం ఆలోచించి కోతిని తన వీపు మీద ఎక్కించుకుని బయలుదేరింది. నది మధ్యలోకి వెళ్లాక మొసలి కోతితో 'నేస్తమా! నా భార్యకు పెద్ద జబ్బు చేసింది. కోతి గుండె తింటేకాని తన రోగం తగ్గదని వైద్యులు చెప్పారు. అందుకే నిన్ను తీసుకెళుతున్నాను' అంది. దాంతో కోతి మొదట కంగారు పడింది. కానీ... కాస్త ఆలోచించుకుని 'అయ్యో మిత్రమా! ఈ విషయం ముందే ఎందుకు చెప్పలేదు? నా గుండెను నేరేడు పండు చెట్టుకే తగిలించి వచ్చాను. పద త్వరగా వెళ్లి తీసుకొద్దాం' అంది. మొసలి తెలివితక్కువగా కోతితో సహా వెను దిరిగింది. ఒడ్డు దగ్గరకు పూర్తిగా చేరుకోకముందే కోతి ఒక్క ఉదుటున నేరేడు చెట్టు మీదకు దూకి 'ఓ తెలివితక్కువ మిత్రమా! ఎవరైనా, ఎక్కడైనా గుండె లేకుండా జీవించగలరా? నీ భార్య నిన్ను మోసం చేసింది. నన్ను తినడం కోసమే జబ్బు నాటకం ఆడింది. అయినా కోతులకు మొసళ్లకు స్నేహం కుదరదు. సెలవ్' అంటూ చిటారు కొమ్మ మీదకు వెళ్లిపోయింది.





భార్య చెడు ఆలోచన మూలంగా మంచి మిత్రుణ్ణి కోల్పోయినందుకు మొసలి విచారించింది.



వి'చిత్రం'

హల్లో... చిన్నారి పొన్నారి నేస్తాలూ... సంక్రాంతి సెలవులు బాగా గడిపేశారా! మాకు తెలుసు. సెలవుల్లో ఒక్క క్షణం కూడా వృధా చెయ్యకుండా ఎంజాయ్ చేశారని. సరేకాని ఇవాళ వి'చిత్రం'లో మీ ముందుకు రెండు ఎద్దులు వచ్చాయి. చూశారుకదా. వీటిలో ఏది పెద్దదో చెప్పాలి? ఏంటి? రకరకాలుగా సమాధానం చెప్తున్నారు. కొందరేమో ముందు వున్న ఎద్దు పెద్దగా వుందని, మరి కొందరేమో వెనుక వున్న ఎద్దు పెద్దగా వుందని అంటున్నారు. కానీ... అలా చెప్పిన వారంతా తప్పులో కాలు వేసినట్టే. ఎందుకంటే... ఎందుకంటే... అవి రెండూ ఒకే సైజులో వున్నాయి కాబట్టి. కావాలంటే... స్కేలుతో కొలిచి చూడండి.



అతికించడమెలా?



నేస్తాలూ.... బొమ్మలో ఓ అమ్మాయి వుంది కదా. ఆమె ఎవరనుకుంటున్నారు? ఒక మెజీషియన్ అసిస్టెంటు. ఆ మెజీషియన్ ఏం చేశాడంటే... ఆమెను రెండు భాగాలుగా చేసేశాడు. మళ్లీ ఆమెను ఒకటిగా చెయ్యడమెలాగో మర్చిపోయాడు. మరి మీకేమైనా తెలుసా? తెలీదా? తెలీకపోతే ఎలా? ఇంక ఆమె అలా రెండు ముక్కలుగా వుండిపోవాల్సిందేనా! పాపం ఏదైనా చెయ్యాలర్రా! బాగా ఆలోచించండి మరి. ఏంటి? ఎంతకీ తెలీడంలేదా? అయితే పేజీ తిరగేసి మా జవాబు చూడండి.

జవాబు

ఏం చిన్నారులూ... జవాబు చెప్పేస్తున్నాం. ఆ అమ్మాయిని ఒకటిగా అతికించడం చాలా సులభం. ఏంటి నమ్మకం కలగడంలేదా. కావాలంటే... ముందుగా మీ చేతిలోని పుస్తకాన్ని మీ మొహానికి బాగా దగ్గరగా పెట్టుకోండి. ఇప్పుడు చూడండి. ఎలా కనిపించింది? ఆమె మామూలుగా పండుకుని వున్నట్టు కనిపించింది. అవునా! అదే ఆర్టిస్టు అంకుల్ గొప్పతనం.



స్టార్ కావాలా!



హాయ్ నేస్తాలూ! మీకు నక్షత్రం గియ్యడం వచ్చా? అమ్మో వచ్చా! మరయితే ఎన్ని రకాల నక్షత్రాలు గియ్యగలరు? అదేనర్రా! నాలుగు కోణాల నక్షత్రం, ఆరు కోణాల నక్షత్రం, ఎనిమిది కోణాల నక్షత్రం... ఇలా చాలా చాలా రకాలున్నాయి కదా. వాటిలో ఏది గియ్యగలరు? అబ్బో... చిన్నారులు రకరకాలుగా చెప్తున్నారు. మరైతే... మీకు ఏకంగా ఎనిమిది కోణాల కాగితపు నక్షత్రాన్ని తయారుచేయడమే నేర్పుదామనుకుంటున్నాం. ఓకేనా!



ఏమేం కావాలంటే... తెల్లటి కాగితాలు, స్కెచ్ పెన్నులు, వాటర్ కలర్స్, కత్తెర, దారం.

ఎలా చెయ్యాలంటే... ముందు మీరు చతురస్రాకారపు కాగితం తీసుకోండి. చతురస్రం అంటే తెలుసుగా పొడవు వెడల్పులు సమానంగా వుండేది. దాన్ని మధ్యకు మడవండి. తర్వాత మళ్లీ మధ్యకు మడవండి. అంటే... మీ చేతిలోని కాగితాన్ని నాలుగు సమాన భాగాలుగా మడిచినట్టన్నమాట.



ఇప్పుడేం చెయ్యాలంటే... ఆ కాగితాన్ని సరిగ్గా మధ్యకు మడవండి. అది చూడ్డానికి త్రికోణాకారంలో కనిపిస్తుంది. దాన్ని మళ్లీ మధ్యకు మడవండి. రెండవ బొమ్మలో కనిపిస్తోందే అలాగన్నమాట. ఇహ దాన్ని మూడవ బొమ్మలో చూపించినట్టుగా క్రాస్‌గా కత్తిరించండి.



చివరిగా కాగితాన్ని తెరిచి చూడండి. మేం చెప్పిన ఎనిమిది కోణాల నక్షత్రం మీ ముందుంటుంది. తమాషాగా వుంది కదూ. ఇప్పుడు దానికి మీకు నచ్చిన రంగులు వేయండి. ఇలాంటి నక్షత్రాలకు మధ్యలో దారం కట్టి ఎంచక్కా గదిలో అలంకరించవచ్చు. సూపర్‌గా వుంటుంది. మరి చేసేస్తారా!



చిన్నారులూ!

ఈ వారం 'వీరి వీరి గుమ్మడి పండు వీరిపేరేమి'లో ఓ మహానటి వచ్చారు. మీకు చూడగానే తెలిసిపోయిందా! ఇప్పుడు మీరు యమ అర్జంటుగా ఏం చెయ్యాలంటే... కార్డు తీసుకుని ఆమె పేరు రాసి పోస్టు చేయాలి. సరైన సమాధానం రాస్తే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. అన్నట్టు మీ నేస్తాలను కూడా ఈ శీర్షికలో పాల్గొనమని చెప్పండే. మరి మా చిరునామా: **వీరి పేరేమి?** బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్‌నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?

సరైన సమాధానం రాసినవారు

ఎమ్. వెంకయ్య, పి.పవన్‌కుమార్, 6వ తరగతి, మోదుకూరు. ఎమ్.శంకర్, 4వ తరగతి, ఎల్. సాంబశివరావు, కందుకూరు. కె.కాంతారావు, 7వ తరగతి, దేవరకోట. సిహెచ్ వెంకట రాజ్యలక్ష్మి పి. సంఘమిత్ర, 10వతరగతి, అనంతపురం. కె. కరుణాకర్, 8వ తరగతి, పి.వరుణ్‌కుమార్, 10వ తరగతి, పెదగాదెలవర్రు. బి.రమేష్, 10వ తరగతి, కె.వికాస్, 8వ తరగతి, పెద్దబీరపల్లి. పి.పాండురంగారావు, 6వ తరగతి, బి. వెంకట సాయిలీల, 9వ తరగతి, కె. నాగేశ్వరి, శ్రీకాకుళం. ఎమ్.పద్మలీల, 2వ తరగతి, గుంటూరు. సిహెచ్ వసంత, 5వ తరగతి, కాకినాడ. బి.హరినాథ్ 7వ తరగతి, దామరమడుగు. కె. కాంచనగంగ, 6వ తరగతి, విద్యానగర్, హైదరాబాదు.

గతవారపు జవాబు:
ధనరాజ్ పిళ్లే

చిన్నారి చిత్రకారులు



పి.కిరణ్ కుమార్,
9వ తరగతి, జడ్‌పిహెచ్ స్కూల్, గన్నవరం.

వై.గణేష్, 10వ తరగతి, జి.ప.ఉ.పాఠశాల, ఆత్మకూరు, నల్లగొండ.



కుర్మా భాను ప్రకాష్,
7వ తరగతి,
యంపియుపి స్కూల్,
బ్రమ్మపురం,
పెడన,
కృష్ణా.

ఎన్ని తప్పులున్నాయి?

విదేశీ ఉత్తరం

పి.ఆర్.పి. వర్మ

తారు రోడ్డుపైన సైకిల్ జోరుగా సాగిపోతోంది.

విదేశంలో తయారైన సైకిల్ కావడంతో దానికి ప్రత్యేకంగా గేర్లు ఉన్నాయి. రోడ్డు ఎత్తుపల్లాలకు అనుకూలంగా గేర్లు వేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి.

సైకిల్ వెనుక నల్లటి తోలుసంచి తగిలించి ఉంది.

ఆ సంచి నిండుగా బరువుగా ఉంది.

సైకిల్‌పై పొడవైన యువకుడు కూర్చుని ఉన్నాడు. అతని వయస్సు పాతికేళ్లకు అటుఇటుగా ఉంటుంది. మనిషి ఎర్రగా ఉన్నాడు. జుత్తు తేనె రంగులో ఉంది. చిన్న జీన్సు నిక్కరు, తెల్లటి బనియను తొడుక్కుని ఉన్నాడు.

సైకిలు ఉన్న సీటు చిన్నగా ఉండటం, దాని హేండిల్ బార్ వంగి ఉండటంతో సైకిల్‌పై వంగొని తొక్కుతూ ముందుకు సాగిపోతున్నాడు.

భారతదేశంలో పుణ్యక్షేత్రాలను చారిత్రక ప్రదేశాలను చూసి విషయాలు తెలుసుకోవాలని స్విడ్జెర్లాండు నుండి బయలుదేరాడు. అతని పేరు రాబర్ట్. భారతదేశం రాగానే కొన్ని ప్రాంతాలను టాక్సీలో తిరిగాడు. అయితే అలా వెళ్లడం అతనికి అంతగా నచ్చలేదు.

హైదరాబాద్ రాగానే సైకిల్‌ను వాహనంగా చేసుకున్నాడు.

సైకిల్‌పై ఆంధ్రాని చుట్టి వస్తానని, తనకు ఎదురైన అనుభవాలను పుస్తకరూపంలో ప్రచురిస్తానని పత్రికా విలేకర్ల సమావేశంలో ప్రకటించాడు. రాబర్ట్ చెప్పిన విషయాలు అన్ని పత్రికల్లో ప్రచురణ జరిగాయి. కొన్ని పేపర్లు అతని ఫోటోతో సహా వార్తను ప్రచురించాయి. పోలీసు అధికారులు అతని గుర్తింపును ధృవీకరించారు. రాత్రిపూట పోలీసు స్టేషన్లలలో ఉండటానికి సిఫార్సు లేఖలను అందించారు.

వాటిని సైకిల్ హ్యాండిల్ వద్ద నున్న బాగ్‌లో పెట్టుకున్నాడు.

రెండు రోజుల్లో మిర్యాల గూడ చేరుకున్నాడు.

రాబర్ట్ సైకిల్‌ను గంటకు ఇరవై కిలోమీటర్ల స్పీడులో తొక్కుతాడు. ప్రతి రెండుగంటలకు అరగంటపాటు విశ్రాంతి తీసుకుని తర్వాత మళ్లీ ప్రయాణాన్ని కొనసాగిస్తాడు.

అలా వెళుతుండగా సడన్‌గా సైకిల్ గాలి తగ్గిపోయింది. సైకిలు స్పీడు తగ్గి నేలకు రిమ్ తగిలే శబ్దం వచ్చింది. రాబర్ట్ అనుమానం నిజం అయిపోయింది. సైకిలు వెనుక టైరు పంక్చర్ అయిపోయింది.

రోడ్డుపక్క ఆపి ప్యాచీ చేయడానికి సైకిల్‌షాపు ఎక్కడుందని కనిపించిన వారిని అడిగాడు. చాలామందికి అతని భాష అర్థం కాకపోయినా సైకిల్‌ను, అతని పరిస్థితిని చూసి దూరంగా ఉన్న సైకిల్‌షాపు వైపు చెయ్యి చూపించారు.

సైకిల్‌ను నడిపించుకుని అక్కడికి వెళ్లాడు.

అక్కడ ఒక అమ్మాయి సైకిలు షాపును నడుపుతోంది.

రోడ్డు పక్కనున్న రెండు షాపులను ఆనుకుని చిన్న రిపేరు దుకాణం అక్కడ ఉంది. పాత సైకిళ్లు, స్పేర్‌పార్టులు ఉన్నాయి. లోపల గాలి కొట్టే పంపు కూడా ఉంది. పాతపడిన సామాన్లు అనేకం చెల్లాచెదురుగా ఉన్నాయి.

ఆ షాపు వద్ద పదిహేనేళ్ల అమ్మాయి కూర్చుని ఉంది.

అన్ని వ్యవహారాలూ చూస్తూ వచ్చిన వారిని పలకరిస్తోందామె. సైకిళ్లకు గాలిని ఎక్కిస్తున్నారు. ఒక కుర్రవాడు సైకిల్‌కి ఆయిలింగు చేస్తున్నాడు. రాబర్ట్ సైకిలును అక్కడ పెట్టి స్టాండ్ వేశాడు.

"సైకిల్‌కి ప్యాచ్ చేయాలి! " అంటు ఇంగ్లీషులో అడిగాడు. అతను చెప్పింది ఆ షాపులో అమ్మాయికి అర్థం కాలేదు. కానీ తను చేయవలసిన పని తెలిసింది.

పక్క నున్న బల్ల దిగి దేక్కుంటూ సైకిల్ వద్దకు వచ్చింది.

ఆమెను, ఆమె రాకను రాబర్ట్ ఆశ్చర్యంతో చూశాడు.

సైకిలు వద్దకు వచ్చి గాలి తీసి టైరులోంచి ట్యూబును బైటికి తీసింది. ప్యాచ్ చేయడానికి సామగ్రిని సిద్ధం చేసింది. తర్వాత తాపీగా కార్యక్రమాన్ని పూర్తి చేసింది.

అంతవరకూ రాబర్ట్ సైకిల్ పక్కన నిలుచునే అన్ని పనులను చూస్తుండిపోయాడు.

ప్యాచ్ పూర్తయిన తర్వాత గాలి కొట్టి సరి చేసింది.

రెండు కాళ్లు లేకపోయినా ఆమె చేస్తున్న పని రాబర్ట్‌కు ఎంతో ఆసక్తిని కలిగించాయి. ఆశ్చర్యాన్ని రేకెత్తించాయి. ఆత్మవిశ్వాసంతో ఆమె పొందుతున్న ఉపాధి అతనికి ఎంతో ముచ్చట వేసింది. "వాట్స్ యువర్ నేమ్?" ఇంగ్లీషులో ప్రశ్నించాడు.

ఆ ప్రశ్న ఆమెకు అర్థమైంది. "జహాన్! " అని సమాధానం చెప్పింది. అది విని రాబర్ట్ వంద రూపాయల నోటు తీసి ఆమెకు ఇచ్చాడు. అందుకుని "చిల్లరలేదు..." అంటూ ఆ నోటును చూస్తు ఉండిపోయింది. "పర్వాలేదు.. ఉంచుకో" అంటూ సైకిలు పైన ఎక్కి ముందుకు సాగిపోయాడు.

* * *

మిర్యాలగూడలోని ఈదులగూడ.

చిన్న ఇల్లు... పాతబడిపోయి పెంకులు రాలిపోయే స్థితిలో సున్నాలు లేకుండా ఉంది.

అది సలామ్ ఇల్లు.

సలామ్ మధ్య తరగతి ముస్లిం. ముందు వెనుకా ఎవరూ లేరు. ముగ్గురు పిల్లలతో చిన్న సంసారాన్ని ఈదడానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు.

ఏదో పని చేయాలని నిశ్చయించుకున్నాడు.

కూలి పనికి శరీరం సహకరించలేదు.

తను నేర్చుకున్న సైకిల్ మెకానిజం పనికి వచ్చింది.

ఈదుగూడలో రోడ్డుపక్క చిన్న షెడ్డును అద్దెకు తీసుకున్నాడు. సైకిలు రిపేరుకు అవసరమైన సామాన్లన్నీ కొనుగోలు చేశాడు. ఇతర పరికరాలను రప్పించుకున్నాడు. మంచిరోజు చూసి పని మొదలుపెట్టాడు.

ఆ ప్రాంతంలో చాలామంది సైకిళ్లను వాడుతున్నప్పటికీ దగ్గరలో ఎక్కడా మెకానిక్‌షాపు లేదు. దాంతో చాలామందికి సలామ్ పెట్టే సైకిలుషాపు ప్రధాన అవసరంగా మారిపోయింది. రోజూ అయిదారు సైకిళ్ల మరమ్మతులు చేసేవాడు. చిన్న చిన్న పనులు ఎక్కువగానే ఉండేవి.

ముగ్గరు పిల్లలు పుట్టిన తర్వాత అవసరాలు పెరిగాయి. ఇంటిఖర్చులు పెరిగాయి. కుటుంబ అవ సరాలు ఎక్కువ య్యాయి. సంపాదన అవసరాలకు అనుగుణంగా పెరగకుండా తగ్గిపోయినట్లయింది.

ఆ సమయంలో పెద్ద కూతురు అమర్ జహాన్ ఆదుకుంది.

అమర్‌జహాన్ పుట్టినప్పుడు బాగానే ఉండేది. ఆ తర్వాత క్రమంగా రెండుకాళ్లకు పోలియో సోకింది. నడవలేని స్థితిలో అవిటిగా ఉండిపోయింది.

పన్నెండు సంవత్సరాల వయస్సులో ఆమెకు మొదటి సారి తండ్రి సలామ్ పడుతున్న కష్టాలు

తెలిశాయి. ఎలాగైనా కష్టాల్లో తానూ పాలు పంచుకోవాలని అనుకుంది.

చెల్లి, తమ్ముడు మరీ చిన్నవాళ్లు అయినందున వారు ఏమీ చేయలేరని భావించింది. తానే ఆ బాధ్యతను స్వీకరించాలని నిర్ణయించింది. ఆ విషయాన్ని తండ్రితో ప్రస్తావించింది. నడవడానికి కాళ్లు లేని తను తండ్రికి సహాయపడాలని – "అబ్బా! నాకు సైకిల్ మెకానిజం నేర్పించవూ?" అంది.

కూతురు అమర్‌జహాన్ మాటలకు తండ్రి ఆశ్చర్యపోయాడు.

"ఎందుకమ్మా నీకు అంత కష్టం. సైకిలు రిపేరు నేర్చుకుని ఏం చేస్తావు?" ప్రశ్నించాడు.

అమర్ జహాన్ రెండు నిమిషాలు ఏం మాట్లడలేదు. తర్వాత చెప్పింది "ఉదయం నుంచి సాయంత్రం వరకూ నువ్వు ఎంతో కష్టపడుతున్నావు. నీకు తోడుగా ఉంటే మనకి కొంత వెసులుబాటుగా ఉంటుంది!" అంది.

కూతురు మాటలు సలామ్‌కి ఆనందాన్ని కలిగించాయి.

కూతురు వైపు ఆమె చచ్చుబడిపోయిన కాళ్లవైపు చూసి కొంత కలవరపడ్డాడు. "నువ్వు పని నేర్చుకున్నా చేయడం కష్టమమ్మా! బేటీ నువ్వు ఇంటిలోనే ఉండమ్మా! నేను చేస్తున్నదిఅంత కష్టమైన పనికాదులే.." అన్నాడు.

తండ్రి మాటలు ఆమెలో ఆలోచనలు రేపాయి.

ఎలాగైనా తాను సైకిలు పని నేర్చుకోవాలని తండ్రితో కలిసి రోజూ సైకిల్ షాపుకు వెళ్లాలని నిశ్చయించుకుంది. ఆ మర్నాడు ఇంటిలో నుంచి సైకిలు తీస్తుండగా తండ్రికి ఎదురువెళ్లింది. తాను కూడా సైకిలు షాపుకు వస్తానని అంది.

కూతురు పట్టుదల సలామ్‌కి ఆశ్చర్యం కలిగించింది. ఆమెకు అభ్యంతరం చెప్పకుండా సైకిలు వెనుక కూర్చోబెట్టుకుని తన సైకిలు షాపుకు తీసుకువెళ్లాడు. పక్కన చిన్న కర్ర స్టూలుపైన కూర్చోబెట్టి తన పనిని వదిలిపెట్టాడు. షాపుకున్న కర్ర తలుపులు తీసుకుని లోపలి నుంచి సామాన్లన్నీ బైటికి తీసుకువచ్చి గోనెసంచిపై పెట్టాడు. తను వచ్చిన సైకిలును షాపుకు ఒక మూల పెట్టాడు. షాపులో ఉన్న సామాన్లు సర్దుబాటు చేయడానికి అరగంట పట్టింది. తర్వాత రెండు ఊదొత్తులు తీసుకువచ్చి షాపులో మారుమూల వెలిగించాడు.

తండ్రి చేస్తున్న పనులను అమర్‌జహాన్ జాగ్రత్తగా గమనించింది.

ఉదయం నుంచి మధ్యాహ్నం 'వరకూ వచ్చిపోయేవారిని గమనిస్తూ కూర్చుంది. ఆరోజే కాదు వరుసగా పది పదిహేనురోజులు తండ్రితో సైకిల్‌షాపుకు రావడం అతనికి చిన్న పనులలో సాయపడటం చేసేది.

ఆ తర్వాత క్రమక్రమంగా సైకిలు స్వరూపాన్ని అర్థం చేసుకుంది.

సైకిళ్లకు ఎటువంటి మరమ్మతులు వస్తాయో... ఎక్కడ ఏ పార్టు ఎలా ఉంటుందన్న విషయాల్ని తెలుసుకుంది. తండ్రి ఏ విధంగా పాడైపోయిన పార్టులను మరమ్మతులు చేస్తున్నాడో తెలుసుకుంది. ఒకటి రెండుసార్లు పాడైన సైకిళ్లను మరమ్మతులను చేసింది. మొదట సైకిళ్లకు ఆయిలింగ్ చేయడంతో మొదలుపెట్టి టైర్లు మార్చడం, ప్యాచ్‌లు చేయడం వంటి రకరకాల పనులు చేయడం నేర్చుకుంది. ఈ విధంగా నాలుగేళ్లు చేయడంతో ఆమె ఈ పనుల్లో నేర్పు సాధించింది.

సలామ్ సైకిళ్ల రిపేరులో మెలుకువలెన్నో తెలియజేశాడు.

ఈ పని నేర్చుకున్న దగ్గర నుంచి క్రమం తప్పకుండా సైకిలు షాపుకు వచ్చేది. పోలియో సోకిన కాళ్లతో కష్టపడి షాపు తలుపులు తెరవడం, పనులు చేయడం మొదలుపెట్టేది. ఆమె షాపు పనిలో ప్రావీణ్యం సంపాదించడం చాలామంది ఆమె వద్దకే తమ సైకిళ్లను తీసుకురావడంతో తండ్రికి అమర్ జహాన్‌పై నమ్మకం కుదిరిపోయింది. ఈ షాపును కూతురుకు అప్పగించి తాను మరో పని వెతుక్కోవాలని ప్రయత్నాలు ప్రారంభించాడు. అందుకు అనుగుణంగా కూలి పనికి కుదురుకున్నాడు.

తను సైకిలుషాపుకు రాకుండా వేరే పనికి వెళితే అమర్‌జహాన్ రోజూ ఇంటి నుంచి ఎలా వస్తుందన్న ప్రశ్న ఉదయించింది. వెంటనే ఎవరివద్దనో ఉన్న మూడుచక్రాల సైకిలును తక్కువరేటుకు కొనుగోలు చేశాడు. తనకున్న నైపుణ్యంతో టైర్లు ట్యూబులు మార్చాడు. కొత్తగా చెయిను తగిలించి ఓవర్ ఆయిలింగ్ చేసి కూతురుకు అప్పగించాడు.

అప్పటి నుంచి అమర్ జహాన్ ట్రైసైకిల్‌పై షాపుకు వచ్చి పనులు చేసేది. మధ్యాహ్నం ఇంటికి వెళ్లలేకపోతే తమ్ముడో, చెల్లెలో కేరేజి తీసుకుని వచ్చేవారు.

చక్కగా రిపేరు చేయడంతో చాలామంది జహాన్ వద్దకే తమ సైకిళ్ళు తీసుకువచ్చేవారు. దగ్గరలో ఉన్న కాలేజీ పిల్లలు ఏ రిపేరు వచ్చినా తమ సైకిళ్లను ఆ షాపుకే తీసుకువచ్చేవారు.

అంతవరకూ అంగవైకల్యంతో ఏ పనీ చేయలేనని నిరాశపడే అమర్‌జహాన్‌లో ఆత్మవిశ్వాసం బాగా పెరిగింది. ఎంతోమంది కన్నా తను ఉన్నతంగా నిజాయితీగా బతుకుతున్నానన్న నమ్మకం ఆమెకు ఎంతో స్థైర్యాన్ని కలిగించేది. అన్ని ఖర్చులు పోనూ రోజుకు నలభై రూపాయలకు పైగా మిగిలేది. ఆ డబ్బుల్ని సాయంత్రం తండ్రికి ఇచ్చి ఇంటిపనుల్లో తల్లికి సాయపడేది. తన అవసరాలు, బట్టలు, ఇతర వస్తువులు అన్నీ తను కష్టపడి సంపాదించిన డబ్బులతోనే కొనుక్కునేది. అది ఆమెకు ఎంతో సంతృప్తి కలిగించేది.

* * *

సాయంత్రం నాలుగు గంటలైంది.

మిర్యాలగూడ సమీపంలో ఈదులగూడ రోడ్లు రద్దీగా తయ్యారయ్యాయి. ఆఫీసులు, స్కూళ్లు వదిలే సమయం కావడంతో వచ్చేపోయేవారితో హడావుడిగా ఉంది. అమర్‌జహాన్ పనులు పూర్తయ్యాయి. ప్రతిరోజూ సాయంత్రం ఆరుగంటలకు షాపు కట్టేసి మూడు చక్రాల సైకిల్‌పై ఇంటికి చేరుతుంది. అయితే ఆరోజు కాస్త ముందుగా వెళిపోదామని అనుకుని షాపును కట్టివేసే హడావుడిలో ఉంది. షాపు ముందు ఉన్న సామాన్లను జాగ్రత్తగా లోపల సర్దుతోంది.

ఆ సమయంలో పోస్టుమేన్ సైకిలు షాపు ముందు ఆగింది. అమర్‌జహాన్ విసుగ్గా సైకిల్‌వైపు చూసింది. ఏదో రిపేరు అయితే అది మొదలు పెట్టి పూర్తి చేయడానికి ఎలాగైనా అరగంట టైముపడుతుంది అనుకుంది. అయితే సైకిల్ గాలి తగ్గిపోలేదు. బాగానే ఉంది.

"అమ్మా! అమర్‌జహాన్.. నీకు ఉత్తరం వచ్చిందమ్మా!" అంటు పోస్టుమేన్ దగ్గరికి వచ్చాడు.

ఉత్తరం అనగానే జహాన్ ఆశ్చర్యపోయింది.

తనకు ఎవరు ఉత్తరాలు రాస్తారా అని విస్మయానికి గురైంది. ఆలోచిస్తుండగానే – "ఫారిన్ నుంచి వచ్చింది!" అని కాగితం పైన సంతకం చేయించుకుని చిన్న పార్శిల్ ఆమె చేతిలో పెట్టి పోస్టుమేన్ వెళిపోయాడు.

అమర్‌జహాన్‌కు ఏమీ పాలుపోలేదు.

ఆ కాగితాన్ని చింపి కవరును విప్పింది.

అందులోంచి చిన్న పుస్తకం బైట పడింది. పుస్తకం లోపల అందమైన టైపు చేసిన ఇంగ్లీషు ఉత్తరం ఉంది. ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరు పంపించారో ఆమెకు అర్థం కాలేదు. ఎవరితోనైనా చదివించుకుంటే విషయం తెలుస్తుందని అనుకుంది.

ఈలోపు షాపులోకి సామాన్లను సర్దిపెట్టింది.

ఆ సమయంలో నడుచుకుంటు వెళుతున్న లెక్చరర్ గారు రోడ్డుపై కనిపించడంతో ఆయనను పిలిచింది. దగ్గరికి రాగానే చేతిలో ఉత్తరాన్ని అందించి, "కాస్త చదివి పెట్టండి." అంది.

అతను ఆ ఉత్తరాన్ని పుస్తకాన్ని అందుకున్నాడు.

ముందుగా ఉత్తరాన్ని చదివాడు. తర్వాత పుస్తకాన్ని తెరిచి పేజీలను తిప్పి అందులో విషయాలను చూశాడు. ఆ పుస్తకాన్ని చూస్తూ అమర్‌జహాన్‌ను తేరిపార చూశాడు.

ఆమెకు విషయం అర్థం కాలేదు.

"రాబర్ట్ అనే యువకుడు నాలుగునెలల క్రితం భారతదేశంలో వివిధ ప్రాంతాలకు సైకిల్‌పై పర్యటించాడు. ఆ అనుభవాలు, అనుభూతులను ఒక పుస్తకంగా ప్రచురించాడు. ఆ పుస్తకాన్ని నీకు ఒకటి పంపించాడు. నీకు ఉత్తరం కూడా రాశాడు!" అన్నాడు.

అప్పుడు అమర్‌జహాన్‌కు లీలగా గుర్తుకువచ్చింది.

ఒక వ్యక్తి సైకిల్‌పై రావడం. తాను పేచ్ చేయడం. తన వివరాలు పేరు అడగడం వంద రూపాయలు ఇవ్వడం ఆమె మనోఫలకంపై మెదిలాయి.

"ఉత్తరంలో ఏమి రాశారు?" ప్రశ్నించింది.

ఇంగ్లీషు లెక్చరర్ మనసులో చదువుకుని విషయాన్ని చెప్పాడు "మనిషికి ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. ఏదో ఒక వైకల్యం ఏర్పడితే జీవితంలో తాము ఎందుకూ పనికిరామని క్రుంగిపోతుంటారు. ఏ పనీ చేయలేకపోతుంటారు. భారతదేశంలో చాలా ప్రాంతాలు తిరిగాను. ఎంతోమంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. ఎన్నో సంఘటనలు సన్నివేశాలు చూశాను. వారందరిలో నువ్వు విభిన్నంగా కనిపించావు. రెండు కాళ్లూ పనిచేయకపోయినా నువ్వు ఉపాధి అవకాశాలను వెతుకున్నావు. ఎంతోమంది కన్నా ఆదర్శంగా నిలిచావు. నీ వంటివారు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటారు. పర్యాటక స్థలాలు దేవాలయాలు చూడాలని భారతదేశం వచ్చాను. కానీ ఈ దేశంలో నేను చూసిన వాటిలో నీకన్న గొప్పది ఏమీ కనిపించలేదు. నా పర్యటన అనుభవాలు పుస్తకంలో నీ పరిచయంతోనే ఆరంభించి రాశాను. నీకు ఒక పుస్తకం పంపుతున్నాను. ఎప్పటికీ గుర్తుంటావు. ఇదమ్మా ఈ ఉత్తరంలో ఉంది". అని అందించి వెళిపోయాడు.

అమర్‌జహాన్ కళ్లు ఆనందం తో వర్షించాయి. తన కాళ్లవైపు చూసుకుంది. చేతిలో పుస్తకాన్ని అటుఇటు తిప్పి కళ్లకు అద్దుకుంది. తర్వాత దేకుంటూ షాపులో ఓ మూలన ఉన్న దేముడి పటాల పక్క పెట్టింది. మనసులోనే నమస్కరించి వెనుదిగింది. ఆమెకు ఇప్పుడు గొప్ప సంతృప్తి కలిగింది. ★

ఊహాలు...ఊహాలు...

రుక్మిణి

మనిషి ఊహించగలదు...మరే ఇతర జీవికీ లేని అరుదైన అదృష్టం మరి!

శాస్త్రజ్ఞులకు ఇంతవరకూ మనిషి మెదడులో ఏ భాగం నుండి ఏ దినుసు దెబ్బకు ఇట్లా ఊహించడం అనే ప్రక్రియ జరుగుతుందో అర్థంకాక, ఊహించలేక తలలు పట్టుకున్నారు.

ఊహించడం మనిషి హక్కు.. ఆడాళ్ళకు జన్మహక్కు అని వేళాకోళం ఆడేవాళ్ళూ లేకపోలేదు. ఏం చేస్తాం...ఊహలు ఊహించే తీరిక ఆడాళ్ళలో చాలామందికి ఇంకా ఉందిమరి!

అసలు...ఊహల్లో కూడా ఆడా మగా తేడాలుంటాయహా...అంటే నేను ఖచ్చితంగా ఉండితీరతాయంటాను. మీరొప్పుకోకపోవడం మీ ఇష్టం. ఇంతకాలం సంసారం వెలిగించినాక మా



శ్రీవారి ఊహల రేంజ్ ఎలాంటిదో...ఏపాటివో కనిపెట్టకపోతే నేను వేస్టుగదా...అహఁ...ఎవరైనా అంతేగదా! అందులోనూ మాది "మేడ్ ఫర్ ఈచ్ అదర్" అనే లేబుల్ కూడా తగిలించుకున్న సంసారమాయె !

ఉండీ ఉండీ నాకు అర్థరాత్రి మెలుకువ వస్తుంది గదా...దానంతటదే రాదు. మా వారు బయటకు కలవరించే మాటలు వల్ల...

నేను అట్లా కూర్చుని తెల్లమొహం వేసుకుని వింతగా వింటాను. ఒక్కోసారి "నళినీ...నళినీ మే ఐ హెల్ప్ యూ...సారీ... నో థాంక్స్...వాటిని నేను జిరాక్స్ చేసిపెడతా..." ఇలాంటివే చాలా రకాలుగా వుండేవి మరోసారి "...అవున్రా...రాస్కెల్...నీ పని చెప్తా... ఇడియట్" అని చిన్నపాటి గర్జనలుండేవి. అంతా వారాఫీసు గోల !

అయితే ఆ పలవరింతల్లో అన్నీ యధార్థాలుండక పోవచ్చు. ఉదాహరణకు యమధర్మరాజులాంటి వాళ్ళ ఆఫీసరును బయటకు తిట్టలేక లోలోపలే దాన్ని ఊహించుకుంటూ...మనసులో ముద్రించుకుంటే, అదికాస్తా ఇట్లా అంతఃచేతన, చిన్నమెదడులో నుండి కలవరింతల స్థాయికి దిగబడిపోవచ్చు అని మానసిక శాస్త్రవేత్తలంటూ వుంటారుట.

అంతేగదా...అంతే అనుకోవడం గాక ఏమనుకుని చావాలి? హమ్మో...మరి ఈ నళిని ఎవర్తె? ఉదయమే ఆ విషయం వారిని అడిగేశా...

మా వారు తేలిగ్గా చప్పరించేసి... "నళినియా...హహ... ఎవరబ్బా(ఆలోచించి) ఒహో ఆ పాప కదూ...మా ఆఫీసు ఎదురుగా కాన్వెంటులో సెకండ్ క్లాసు. హాహావ్వా...గాడిద మోత పుస్తకాలు...కనిపిస్తే నా మనసు ద్రవించింది...మైనస్ పాయింట్‌లో ఘనీభవించింది" అనేసి చక్కగా సర్ది బయట పడతారు.

ఒకరోజు...

ఏవండోయ్ కూరగాయల మార్కెట్టులో జమాలుద్దీను కనబడ్డాడన్నాను. గుర్తురానట్టు పెట్టే మొహం మా వారూ పెట్టడం చూసి...

మీ ఆఫీసు బంట్రోతండీ...జపాన్ గడ్డం, హాంకాంగ్ మీసాలు...వాడు ఫంక్షన్‌లో నన్ను చూశాడుగదా... గుర్తుపట్టి పలకరించాడు. నమస్తే మేమ్‌సాబ్ అన్నాడన్నాను...

ఈ జమాలుద్దీన్.... ఆ కమాలుద్దీన్ సోది నాకెందుకంటూ తెలివిగా వక్కదారి పట్టించబోయారు...నేనూరుకుంటానా...

నళినీ అనే ఆవిడెవరో మీ ఆఫీసులో కొత్తగా చేరిందటగదా...వెనకా ముందూ ఎవరూ లేరనీ...ఎర్రగా బుర్రగా ఉంటుందనీ చెప్పినట్టున్నాడండీ మాటలమధ్యలో అన్నానంతే...

మా వారు ఒకటే హంగామా...మా వారేంటి అందరి "వారులూ" ఇలాంటి ప్రశ్నలెదుర్కుంటే ఇదే మోస్తరు హంగామాలే చేస్తారు...

బూతుల పంచాంగం విప్పారు. జలాలుద్దీన్‌గాడ్ని పలావ్ చేసిగానీ, కైమా చేసి వుండలు చుట్టుకునిగానీ వదలనన్నారు. వాడికింక నూకలు చెల్లాయనీ ఒకటే గెంతులు...

నా మానాన నేనూరుకున్నాను. వారే ఆయాసపడ్డారు. కూలబడి...కూల్ అయి...

అయితే నీ ఉద్దేశ్యమేంటి...అహఁ...అసలు నీ ఊహలు ఏంటి? అని శాంతపోజుతో అడిగారు...

నా ఊహలేంటండీ ఆ జమాలుద్దీను...అని అనబోతుంటే...

ఇదుగో మళ్ళీ ఆ జమాలుద్దీన్ పేరెత్తావంటే...నిన్ను పులుసు పెట్టేస్తా.... అంటూ మరో లెక్చరు దంచారండీ మా వారు.

ఆడాళ్ళు ఇలానే ఊహాలు చేసీచేసీ... ఊహాలోకాల్లో తేలీతేలి నవలలు రాసేశారుట !

మరుసటి రోజు ఆఫీసుకెళుతూ నాకు మంచి హితబోధ ఒకటి చేశారు.

మనిషికి ఊహలు చాలా అవసరమట. ఈ ఊహల్లోనే ప్రపంచంలో గొప్పగొప్ప ఆవిష్కరణలు జరిగాయట. ఎన్నో కొత్తకొత్త మందులు, టీవీలు-టీవీల్లో ప్రోగ్రాములు....ఇలా ఎన్నెన్నో కనిపెట్టారుట. మగవాళ్ళ ఊహలు పలురకాలుట. మొగవాళ్లు అలా ఊహలు చేయడం వల్ల అవి ఈ సమాజానికి ఉపయోగపడతాయని శలవిచ్చారు.

మరి మహిళలు...

నిరంతరం భగవంతుని లీలలు గురించో, కొత్తకొత్త వంటకాల గురించో, వెజటబుల్ మిక్సింగ్-నాన్‌వెజ్ మిక్సింగ్ గురించో ఆలోచించాలిట. అంతే కాదు ఇంటికోసం ఆఫీసులో పడి చెమటలు కక్కే మగడి గురించి ఆలోచించాలిట. ఇల్లు, మగడు పరిధి దాటి ఆడవాళ్ళు ఊహలు చేస్తే ప్రమాదమట....

ఎంతసేపటికీ బ్రేకు పడటంలేదు. కనీసం ఆయన ఊపిరికూడా సరిగా తీసుకోవడం లేదు....ఆ ధాటికి నేనే ఆగలేక... సరేగానీ...మీ ఆఫీసు చప్రాసీ జమాలుద్దీన్‌ను ఆదివారం మనింటికి రమ్మనగూడదూ అన్నాను. ఆయనగారు ఠక్కున బ్రేకడి పడబోయి...ఎందుకన్నట్లు గుడ్లురుమబోయారు.

అబ్బే...చికెన్ బిర్యానీ మరోరకంగా తయారుచేసి చూపిస్తానన్నాడు... తెలుసుకుందా మనీ...

అంటూనే ఉన్నాను...మా వారు ఎప్పుడో వెళ్ళిపోయారు.

మా వారే ఏంటి...ఇలాంటివారందరూ ఇలానే జారుకునేది మరి !

★

ఎన్నికల్ల గయినెట్ల గెల్సిండు?"

డా॥ కాలువ మల్లయ్య

"ఇప్పుడు ఎన్నికలల్ల ఒగలనొగ రోడించుకునుడనేం లేదు. వాళ్ళను వాళ్ళే ఓడించు కుంటున్నరు. వీళ్ళ మీద యావ్వ వచ్చిందనుకో వాళ్ళను, వాళ్ళ మీద యావ్వ వచ్చిందనుకో వీళ్ళను గెలిపిస్తున్నరు. ఎవ్వలో గెల్సుడు ఓడుడనేది ఎన్నికలల్ల మామూలే కద...!"

"అది కొంత నిజమే కావచ్చు కాని పురాగ నిజం కాదు... గెల్సుడయినా ఓడుడయినా గంత తేలికేం గాదు. అధికారంలున్నప్పుడు చేసిన పనులను బట్టి ప్రజలమీద కల్గించిన ప్రభావాన్ని బట్టి గెలు పోటములుంటాయి. ఏదో కొంతన్న ప్రజలనుకున్నట్టు చేస్తే మల్ల గెలుస్తరు. లేకుంటె లేదు. రిగ్గింగ్, దొంగోట్లు గివ్వన్ని వేరు సంగతులనుకో. గా మత పార్టోల్లు మతం, గుడి, చట్టం అనొదురుడే తప్పుతె ప్రజల గురించేమన్న పట్టించుకున్నరా? గందుకే గెల్సిన కాడ మల్ల గెల్వలే. ఓ తీరుగ పనిజేత్తినె మల్ల గెలుత్తరు. ముప్పయేండ్లనుంచి పశ్చిమ బెంగాల్‌ల వామపక్షం ఎందుకు గెలుత్తుంది. ఎవ్వలెన్ని విధాల కోశిశ్ జేసినా వాళ్ళ నోడించలేకపోతున్నరు. ఏదో మేరకు ప్రజలు కోరే పాలన అందించెపటికెనే కదా...! మన హైటెక్ సారు ప్రచారం మీద ఆధారపడి ప్రజల మౌలికావసరాలు తీరే ఒక్క పని గూడ సెయ్యకపాయె... గయితె అధికారం కొసురమేమైనా చేస్తడు. ప్రజలకు గిది తెలువదా...? గయినె చేసిన పనులకు రాజశేఖరరెడ్డి ఏం చేయకున్నా పదేండ్లేలుతడు..."

"గట్లనుకోవద్దు ప్రజలకు మతిమరుపెక్కువ... నిన్నటిది మర్సిపోయి ఇయ్యాల్లటిదే సూత్తరు.."

"కావచ్చు.. కని గయినె ఫారిన్‌ల పుట్టినట్టే చేసె. ఫారిన్‌ల పెరిగినట్టే చేసె.. మన వంటలద్దనె... మన పంటలద్దనె... మన బట్టలద్దనె... మన బొగ్గు, పరిశ్రమలు ఎవ్వి వద్దనె. అన్నిట్ని అక్కన్నుంచే తెచ్చుకోవచ్చనె. గిక్కడ భూముల్ల గక్కడలెక్క పంటలు పండించుమంటేమన్నట్టు... గిక్కడి పొరగాండ్లు రాగెంటికలతోని గక్కడి పోరగాండ్లతీరుగ తెల్లగ పాలిపోయినట్టుంటరా? వెయిల కోట్ల అప్పులు ప్రజలమీద పడేసి ఒక్క ప్రాజెక్టు గట్టిండా? ఒక్క ఫ్యాక్టరీ గట్టిండా... ఉన్నయే మూసేసె.. గయినె గట్ల చేసెపటికెనే గీనె గెల్సిండు. గీనె గూడ గట్లనే సేత్తె అంతే సంగతులు.."

"అవు. ప్రజలిప్పుడు తెలివికలోల్లయింద్రు... అన్ని జూత్తరు. ఆల్ల గురించి పట్టించుకోకుంటె ఓడిత్తరు. గీనె మంచిగ సెయ్యకుంటె పాతయి మర్సిపోతరు..."

"అవుననుకో... ప్రజల గురించి పట్టించుకోకుంటె ఎవ్వల సంగతయిన గంతేమరి... గా హైటెక్కుసారు చేసిన మా దండి, మా మొండి తప్పులకు గయినె ఎన్నటికి గెలువడు... గయినెప్పుడు గెలుత్తడంటె ఇప్పుడున్న సారు గంతకంటె బాగ తప్పులు సేత్తెనే... గట్ల తప్పులు సేయించన్నని కోశిశ్ జేత్తున్నరు. చిన్న చిన్నాటినే భూతద్దంల పెట్టి సూపెడుతున్నరు.."

"అదిగాదే... నాకు తెలువకదుగుత... ప్రజల సంగతిడ్సి పెట్టి కొందరు నాయకులు పత్రికలనో, ఎలక్ట్రానిక్ మీడియానో వట్టుకొని రాయించుకుంటయిపోతదా? ఎన్నికలప్పుడు గట్లనే చేసిరి.. వట్టిగ ప్రచారం తోని గెల్సినంక ఇగ పనులు జేసుడెందుకు... దేశం వెలిగిపోతంది... మస్తు అభివృద్ధి చెందిందని అదురగొడితె ఐపెయిందనుకున్నరు. ఓ దిక్కు ఆకలికి సత్తంటె వెలిగిపోతందంటెట్ల? గందుకే ప్రజలోడించింద్రు..."

"మరి గిప్పుడేమొ రైతుల ఆత్మహత్యలు, ఫ్యాక్షన్ కొట్లాటలు ఇయ్యాల్లనే మొదలైనట్టు రోడ్లెక్కి ఒర్ర వట్టిరి... అన్నీటికి బాధ్యత వహించవల్సింది పోయి గిట్లనుట సిగ్గన్ననిపియ్యదా?"

"ప్రజలు తెలివికచ్చి మీరు గపుడేం చేసింద్రని అడుగుతె రోగం కుదురుతది. ఆత్మహత్యలంటె బల్సి చేసుకున్నరనిరి. ఎప్పుడయిన ఆత్మహత్యలు చేసుకునుట సిగ్గుచేటే. ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలె. అయితె గీల్లు కొందరి కన్న ఎక్స్‌గ్రేషియా ఇత్తంద్రు.. రైతుల్ల కొందరికన్నా ఉచిత విద్యుత్ ఇస్తుంద్రు... అప్పుదెచ్చయిన నీటి ప్రాజెక్టుల కోనం పెడుతమంటున్నరు. గిల్లు మునుపటోల్లకన్న నయమే కాదమరి. ఎవ్వలైన ప్రజలమీద భారం మోపే ధరలు పెంచుడు తప్పేమరి.. కాని గుడిని గుడి లింగాన్ని మింగినోడు... గుడిని మాత్రమే మింగిటోన్ని దొంగంటెట్ల? ఇవ్వన్నిటికి పరిష్కారమేదంటె అధికారంలున్నోల్లనయిన, ప్రతిపక్షంల ఉన్నోల్లనయిన ప్రజలు నిలదీసడుగాలే.. గప్పుడీల్లకు బుద్ధత్తది..."

"అందరికన్ని వాగ్దానాలిచ్చి గెల్సిండు... ముందున్నది ముసల్ల పండుగ... ఆ వాగ్దానాలన్ని ఎట్ల తీరుస్తడు..."

"తీర్చకుంటె ప్రజలూరుకోరు. నూటికి నూరుపాల్లు తీర్చకున్నా అరవై డెబ్బైశాతం తీరుస్తే మాటమీద నిలవడ్డట్టే లెక్క... ఏంజెయ్యనోల్ల కంటె ఏదో కొంత జేసుడు నయమేకద... ఏమంటవే రాజమల్లన్న..."

"అనేదేముంది? నిజం నిజమే కాద..! ఏంజేసినా ఉరుకులాడకుండ నిదానంగ వెనుకాముందు ఆలోసించి చెయ్యాలె..." అన్నడు రాజమల్లు.

"సరెగని రాజమల్లన్నా...! ప్రచార, ప్రసార సాధనాలన్ని ఎన్నికలకు ముందు అటెనుక గూడ హైటెక్కు సారుకే సాయం జేసినయి... అయినా గని గీ రైతు సారెట్ల గెల్సిండంటవు...?"

"ప్రజలు తెలివికలోల్లు... తెలివికచ్చింద్రని ఒక్క మాట జెప్పుతె ఐపోదు.. ఒగాయనె రోజూ మాటలేనని వాళ్ళకు అక్కెరకచ్చేపని ఒక్కటన్న చెయ్యకపాయె... గా మాటలెన్నొద్దులని నమ్ముతరు? గందుకే ఈడ్సి దెబ్బగొట్టింద్రు...

మల్ల గా ప్రచారం సంగతి జూసినవా...

హైటెక్కు సారెమొ మీది మోటర్లనే పాయె.

గక్కడ దిగి రొండు వేళ్ళు సూపిట్టుకుంట, భయపెట్టుకుంట, కాంగ్రెసోల్లను కమ్మనిస్టోల్లను తిట్టుడుతిట్టుడు తిట్టుడేనాయె...

మల్ల గయినె నాటుబాటు మీదికెల్లి దిగకపాయె... అన్నలంటె ప్రజలకు తెలువదన్నట్టు గాల్ల కొసమే గీ ఎన్నికలనె.. తను, తనోల్లు తప్ప అందర్ని దేశద్రోహులనె. అధికారంలున్నప్పుడు ప్రతిపక్ష పోల్లను, ప్రతిపక్షులున్నపుడు అధికారంల ఉన్నోల్లను గిట్లనుడ యినెకు అలువాటేనాయె...

అభివృద్ధి అభివృద్ధినె కని ప్రజలకు పయేగపడే పనేం జేసిండో ఒక్కటన్న చెప్పకపాయె... తిన్న ఇంటి వాసాలు లెక్కబెట్టినట్టు ఎప్పుడూ విదేశాల పాటేనాయె.

ఇగ గా రాజశేఖరరెడ్డి మంచిగ దోతి గట్టుకునె. తెల్లంగేసుకునె. అందరికి రైతు బిడ్డోలె కనవడె. మల్ల గయినె మీది మోటర్ల పెయిండా? కాల్లు బొబ్బలెక్కంగ పల్లెబాటలనె... గిప్పుడు నగరబాటలనె. కాలినడకన పాయె... బస్సు యాత్ర జేసె... ఇవ్వన్ని సామాన్యులయి గద... సూత్తినే మనోడన్నట్టు కనవడె.. ఇగ జెనాలు దూరపోడెట్లనుకుంటరు...? మల్ల ప్రజల అసలు సమస్యలేందో తెలుసుకునె. ప్రజల కవసరమున్న రోటీ, కప్‌డా, మకాన్‌ల చుట్టే తన ప్రచారమంత తిప్పె. అందర్ని అవ్వా అయ్యా అని పలుకరించె.

మొత్తం మీద గయనె మనోడె అనుకునెటట్టు ప్రవర్తించిండు... వాళ్ళ కోసమే ఉన్నట్టనిపించిండు... గందుకే ప్రజలు నమ్మి ఓట్లేసింద్రు. వాళ్ళ నమ్మకాలను నిజం జేత్తె మల్ల గెలుత్తడు. లేకుంటె లేదు..." అన్నడు రాజమల్లు.

★

అమీబియాసిస్



డా॥ నాగినేని భాస్కరరావు



అమీబియాసిస్ అనే వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా వున్న వ్యాధి. ప్రపంచ జనాభాలో సుమారు 10 శాతం మంది అమీబియాసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. పరాన్నజీవుల వల్ల కల్గుతున్న మరణాలకు కారణాల్లో అమీబియాసిస్ (సిస్టోసోమియాసిస్, మలేరియా తరువాత) మూడవస్థానంలో వున్నది.

ఎక్కువగా క్రిక్కిరిసిన జనాభా, పారిశుధ్యం లోపించిన ప్రాంతాల్లో అమీబియాసిస్ ఎక్కువగా వుంటున్నది. ఉష్ణ ప్రాంతంలోని అభివృద్ధి చెందుతున్న దేశాలు - ముఖ్యంగా మెక్సికో, ఇండియా, మధ్య దక్షిణ ప్రాంత అమెరికా, ఉష్ణ ప్రాంత ఆసియా, ఆఫ్రికా ఖండంలోని దేశాలలో ఇది ఎక్కువగా వున్నది.

నిర్వచనం

ఎంటమీబాహిస్టోలైటికా అనబడే ప్రేవుల్లో వుండే పరాన్న జీవి వల్ల కలిగే వ్యాధిని "అమీబియాసిస్" అంటారు. ధాదాపు అమీబియాసిస్‌కు గురైన 90 శాతం మందిలో ఏ లక్షణాలూ వుండవు. కాని మిగతా 10 శాతం మందిలో రక్త విరేచనాలు నుంచి కాలేయం లేక ఇతర అవయవాలలో చీము గడ్డ వచ్చే వరకు గల వివిధ స్థాయిల్లో అమీబియాసిస్ లక్షణాలుంటాయి. మనిషే దీనికి ఏకైక రిజర్వాయరు.

ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రమాదకర స్థితిలో ఈ క్రింది తరగతుల వారున్నారు. 1. ప్రయాణీకులు 2. ఇటీవల వలసవచ్చినవారు 3. స్వలింగ సంపర్కులైన మగవారు 4. సంస్థల్లో వున్నవారు.

సిరద్వారా మాదకద్రవ్యాలు తీసుకునే వారిలోనూ, ఎయిడ్స్ వచ్చిన వారిలోనూ ఇది ముఖ్యమైన వ్యాధి.

అంతేకాక తీవ్రమైన జబ్బును కల్గించే రకం ఎంటమీబాహిస్టోలైటికా కాకుండా జబ్బును కల్గించని మరొక ఇదే కోవకు చెందిన పరాన్నజీవి ఎంటమీబాడిస్పార్. లక్షణాలులేని అమీబియాసిస్ వాహకులు, స్వలింగ సంపర్కులైన మగవారితో సహా ఎయిడ్స్ రోగులు ఎంటమీబా డిస్పార్‌కు ఆశ్రయమిస్తారు.

అమీబియాసిస్ వ్యాపించే విధం

బతికున్న సిస్టులతో కలుషితమైన నీటిని లేక ఆహారాన్ని లేక చేతులతో - తినటం ద్వారా లేక తాగడం ద్వారా ఎంటమీబా హిస్టోలైటికా / డిస్పార్ తాగిన లేక తిన్న మనిషి శరీరంలోనికి ప్రవేశిస్తాయి. కలుషిత ఆహారం ద్వారా ఎక్కువగా వ్యాపిస్తుంది. మలం (కలుషిత) తో కలుషితమైన నేలలో ఎఱువులతో, నీటితో - పండించిన ఆహారం ద్వారా అమీబియాసిస్ ఎక్కువగా వచ్చే అవకాశం వుంది. ఆహారాన్ని వం౹ వారు, వడ్డించే వారు అమీబియాసిస్ వ్యాధితో వున్నట్లయితే, వారు సిస్టులను విసర్జిస్తున్నట్లయితే వారి ద్వారా అమీబియాసిస్ మలం నోటి మార్గం ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి నోరు, గుదము, రతి క్రియ ద్వారా కూడా వ్యాపించే అవకాశం వుంది.

మనిషిలోనికి ప్రవేశించిన సిస్టులు జీర్ణాశయంలో వుండే గాస్ట్రిక్ ఆమ్లమును తట్టుకుని నేరుగా చిన్న ప్రేవులలోనికి ప్రవేశించి, అక్కడే సిస్టు దశను విడిచే ముందు ప్రతి ఒక సిస్టు ఎనిమిది

అమీబ్యూర్స్ గా గుణితమవుతుంది. ఈ అమీబ్యూల్స్ అభివృద్ధి చెంది చలనం వుంటే చక్కగా పెరిగిన ట్రోఫోజాయిట్సుగా మారిపోయి పెద్ద ప్రేవుల్లోని పొరకు అతుక్కుని వుంటాయి. ప్రేవుల్లోనే సిస్టులుగా మారతాయి. అక్కడ నీటి వలన ఏర్పాటు, జీవించివుండటం కోలిఫారమ్ బాక్టీరియా ఉనికిపై ఆధారపడి వుంటుంది. అమీబా ప్రేవుల పొరలను నాశనం చేసి, కరిగించి ఆ పొరల్లో పుండ్లను కల్గిస్తుంది. అమీబా వల్ల కలిగే పుండ్లు ముఖ్యంగా గుదము (రెక్టమ్) లో, తరువాత పెద్దప్రేవు లోపలి భాగానికైనా కలుగవచ్చును. ఈ పుండ్లు ఎక్కువై లోపలి పొరల్లోకి వెళ్లి పోయి ప్రేవుల్లో చిల్లుపడేట్లు పెర్ఫొరేషన్ చేయడంవల్ల కడుపులో ఫ్రీ పెరిటోనైటిస్ అను స్థితిని కల్గిస్తాయి. ఈ పుండ్లు మానిపోయి చారలను మిగులుస్తాయి.

ఒక్కోసారి అమీబాలు రక్త ప్రవాహంలోనికి ప్రవేశించి కాలేయం, ఊపిరితిత్తులు, మెదడుల్లో చేరి చీము గడ్డలను కల్గిస్తాయి. ఎక్కువగా రక్త, బంక విరేచనాలు అవుతున్న రోగుల్లో ట్రోఫోజాయిట్సు సిస్టులుగా మారకపోవచ్చును. చలనం గల రక్తపు ట్రోఫోజాయిట్సు అప్పుడే విసర్జింపబడిన మలంలో వుంటాయి. ఈ ట్రోఫోజాయిట్లు వాతావరణంలోని గాలికి లేక జీర్ణాశయంలోని ఆమ్లం వల్ల చనిపోతాయి. కాబట్టి ట్రోఫోజాయిట్ల వల్ల అమీబియాసిస్ రాదు.



రకాలు

1. ప్రేవులలో అమీబియాసిస్ 2. ప్రేవులు కాకుండా ఇతర అవయవాల అమీబియాసిస్ ఎ) కాలేయంలో చీముగడ్డ బి) మెదడులో చీముగడ్డ సి. చర్మంలో అమీబియా

వ్యాధిలక్షణాలు

ప్రేవులలో అమీబియాసిస్ – వ్యాధిగ్రస్థమైన సిస్టులు శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఆరు వారాల్లో లక్షణాలతో ప్రేవుల వాపుకు దారితీస్తుంది. కింది కడుపు నొప్పి, కొద్దికొద్దిగా నీళ్ల విరేచనాలు ప్రారంభమై బరువు తగ్గుట. కింది కడుపంతా లేక నడుంనొప్పి కల్గుతాయి. పెద్ద ప్రేవు వ్యాధిగ్రస్థమై తరుణ అపెండిసైటిస్‌ను పోలి వుంటుంది. తరువాత రోగులకు 10 నుంచి 12 రక్త, బంక విరేచనాలు అవుతాయి. మలంలో కొద్ది మలం, ఎక్కువగా రక్తం, చీము వుంటాయి.

గ్లూకో కార్టికోయిడ్స్ అనే మందులను తీసుకుంటున్న రోగుల్లో తీవ్రమైన అమీబియాసిస్ వచ్చే ప్రమాదం వుంటుంది. విషమ పరిస్థితులు – ప్రేవుల్లో చిల్లుపడుట.



A. x880 bigger than normal
B. x1200 bigger than normal

2. ఎక్స్‌ట్రా ఇంటస్టైనల్ అమీబియాసిస్

ఎ) కాలేయంలో చీము గడ్డ ఏర్పడుట తద్వారా యితర విషమ పరిస్థితులు ఏర్పడుట. ఉదా॥ పెరిటోనైటిస్,

బి) ఊపిరితిత్తులలో చీము గడ్డ ఏర్పడుట.

సి) గుండెపొరలు వాచుట

డి) చర్మంలో అమీబియాసిస్ వచ్చుట.

ఇ) 0.1 శాతం రోగుల్లో మెదడు కూడా ప్రభావితం అవుతుంది. వ్యాధిగ్రస్థ ప్రదేశం, పరిమాణాలను బట్టి లక్షణాలుంటాయి.

వ్యాధి నిర్ధారణకు పరీక్షలు

1) మలం (స్టూల్) పరీక్ష 2) సెరొలాజికల్ టెస్టులు 3) నాన్ ఇన్‌వేజివ్ ఇమేజింగ్ ఆఫ్ లివర్, 4) సి.టి. స్కాన్ ఆఫ్ లివర్.

చికిత్స: లక్షణాలు లేకుండావున్న వాహకులను ఇడోక్వినాల్ ట్యాబ్లెట్ 650 ఎం.జి 20రోజులు 2. పారామోమిసిన్ ట్యాబ్లెట్(250 ఎం.జి) – 500 ఎం.జి 10 రోజులు. ఈ రెండు మందులూ ల్యూమినల్ ఏజెంట్స్.

తరుణపెద్దప్రేవు వాపుకు:– మెట్రోమిడాజోల్ 250 లేక 500 ఎం.జి. బిళ్ళలు 5 నుంచి 10 రోజులు. ట్యాబ్లెట్ పారామోమిసిన్ (250ఎం.జి) 500 ఎం.జి10 రోజులు.

కాలేయపు చీము గడ్డకు ట్యాబ్లెట్ మెట్రోనిడాజోల్ 750 ఎం.జి. 5 నుంచి 10 రోజులు లేక ట్యాబ్లెట్ టిమిడాజోల్ 2 గ్రామ్సు నోటి ద్వారా లేక ఆర్నిడాజోల్ 2 గ్రాములు, ల్యూమినల్ ఏజంట్స్. అవసరమైతే చీము తీసి వేయాలి. రోగులందరికీ పూర్తి కోర్సు మందులను వాడాలి. ఈ మందుల్లో ల్యూమినల్ ఏజంట్ ఒకటి వుండాలి. ఎందుకనగా మెట్రోనిడాజోలు మందు సిస్టులను నాశనం చేయలేవు. మందులను అర్హతగల వైద్యుని సంప్రదించి ఆయన సూచన మేరకు వాడాలి.

నివారణ: ఎంటమీబా హిస్టోలైటికా సిస్టులతో కలుషితమైన ఆహారాన్ని లేక నీటిని తీసుకోవడం ద్వారా అమీబియాసిస్ వ్యాపిస్తుంది. లక్షణాలు లేని వాహకులు రోజుకు 15 మిలియన్ల సిస్టులను విసర్జిస్తారు. ఈ సిస్టులు వాతావరణంలో అనేక వారాలుంటాయి. కనుక అమీబియాసిస్‌ను నివారించడానికి తగినంత పారిశుధ్యం, సిస్టులను నాశనం చేయడం, సిస్టుల రవాణాను అరికట్టడం మొదలగు చర్యలను చేపట్టాలి. వ్యాధి ఎక్కువగా వున్న ప్రాంతాల్లో తోలు తీయుటకు వీలులేని పండ్లను, కూరగాయలను తీసుకోకుండా వుండాలి. అలాగే వేడిచేసి చల్లార్చిన నీరు తాగాలి. ఎంటమీబా సిస్టులు క్లోరిన్‌కు తలొగ్గవు. కనుక నీటిపారిశుద్ధ్యంలో టెట్రాగ్లైసిన్ హైడ్రోపెరాక్సైడ్‌తో అయోడినైజేషన్ చేసి సిస్టులను చంపి వ్యాధి రాకుండా చేయాలి. ఇది రాకుండా సరైన ముందు జాగ్రత్త చికిత్స లేదు. కేవలం పరిశుభ్రత పాటించటం, కలుషితం కాని ఆహారం, నీరు తీసుకోవటంతప్ప.

జాగ్రత్తలు

1) అమీబియాసిస్ అని అనుమానం వస్తే వెంటనే అర్హత గల వైద్యుని సంప్రదించి, మల పరీక్ష చేయించుకొని తగిన మందులు తీసుకోవాలి. 2) ఎల్లప్పుడూ కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి. 3) భోజనం లేక ఫలహారం చేసే ముందు చేతులను పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి. పరిశుభ్రత పాటించని హోటల్లో లేక ప్రదేశంలో ఆహారపదార్థాలను తీసుకొనరాదు.

ప్లీడర్ చెప్పిన కథలు

పరిపాలనా వ్యవస్థ సజావుగా సాగపోవడానికి ఏర్పాటు చేసుకున్న నాలుగు అంగాలలో న్యాయవ్యవస్థ, శాంతి భద్రతల వ్యవస్థ ఎంతో ముఖ్యమైనవి. ఈ వ్యవస్థను కాపాడాల్సిన రాజకీయనాయకులే వాటిని భ్రష్టు పట్టించడంలో సక్సెస్ కాగలిగారు. జవాబుదారీతనం లేకపోవడం, అవినీతి - అలసత్వం పెరిగిపోయి నిరంకుశత్వ ధోరణులతో పోలీసు వ్యవస్థ ఎంత అరాచకంగా తయారయిందో ఈ “రెప్పవేయని కన్ను’ తెలియజేస్తుంది. ముఖ్యంగా ఈ కథలు పోలీసుల పతితనాన్ని, వారి దౌర్జన్యాన్ని, ప్రజాపీడనను రకరకాల కోణాల్లో తెలియజేస్తాయి.

“ప్రధాన మంత్రి కంటే కూడా బలవంతుడు పోలీసే” అన్న మాటల్లో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. పోలీసులు తలుచుకుంటే లేని నేరం మోపి చిత్రహింసలు పెట్టగలరు. కేసులు బుక్ చేసి కోర్టు చుట్టూ తిప్పి డబ్బు, పరువు నాశనం చేసి మనుషులను జీవచ్ఛవంలా చేయగలరు. కత్తి రాజయ్య అనే పెద్దరౌడి చేసిన దౌర్జన్యానికి పోలీసు రిపోర్టు ఇస్తే, వాడు తీరా పోలీసు మనిషి కావడం వల్ల రిపోర్టు ఇచ్చినవాడ్ని తన్ని తరిమేస్తారు. కోర్టులో కేసు వేయబోతే, వాడిమీదే అక్రమకేసులు బనాయించి జైలుకు పంపిస్తారు. ఇంకో కథలో హోటల్ నడుపుకుంటున్న వాడు పోలీసు మామూలు ఇవ్వకపోతే వాడి హోటల్‌ను నాశనం చేసి వాడి మీద కేసు పెడితే బయటపడేందుకు వాడు హోటల్‌నే అమ్ముకోవాల్సివస్తుంది. మరో కథలో బస్టాప్‌లో అకారణంగా అరెస్టు చేసి లంచం ఇవ్వనందున గుడిలో దొంగతనం మోపి శిక్ష వేయిస్తారు. తీరా భక్తుడైన మేజిస్ట్రేట్ ఆ గుడికోసం వెతకగా పోలీసు కుట్ర అర్థమై దేవుడ్ని, దేవుడిగుడిని కూడా సృష్టించిన “పోలీసుదేవుడి” గొప్పతనాన్ని తెల్సుకోవాల్సి వస్తుంది. “దొంగ సొత్తు” ను పట్టుకోవడంలో అమాయకులను ఎలా బలి చేస్తారో ఇంకో కథ తెలియజేస్తుంది. సామాన్యుడు మీసాలు పెంచుకుంటే పోలీసు విలువ దెబ్బ తింటుందని అనవసరంగా వాడ్ని చిత్రహింసలు పెట్టిన కథ మరొకటి. రేప్ అండ్ మర్డర్ కేసులో నిందితుల్ని పట్టుకోనందుకు వి.సి.పి. దొరవారు ఇన్‌స్పెక్టర్‌ను తిడితే, రిపోర్టు ఇచ్చినవానినే నిందితునిగా నిరూపించిన విధానాన్ని “పేరులో ఏముంది” కథలో చూడవచ్చు. అందమే శత్రువుగా మారి పోలీసుల హింసకు గురై వ్యభిచారిగా మారినా, ఆమెను వేధించుకుతిన్న పోలీసు వ్యవస్థలో ఆమెనే ఒక “రుజువు”. అనుమానితుడిగా పట్టుకొచ్చి లాకప్‌డెత్ చేసి రైల్వే లైను పక్కన పడేసి ఆస్తికోసం అన్న చంపాడని కేసు బనాయించి ఒక కుటుంబాన్ని రోడ్డున పడేయుడం “బిచ్చగత్తె” లో కనిపిస్తుంది. దుర్మార్గపు ఇన్‌స్పెక్టర్ ఆగడాల కథ “నల్లపిల్లి”. పోలీసు ఉద్యోగంలో చేరిన తర్వాత నక్సలైట్ల పేరుతో అమాయకులను హింసించి చంపి లేదా ఎన్‌కౌంటర్ చేసి ప్రభుత్వం నుండి అవార్డును, ప్రమోషన్‌ను పొందడం ఒక పద్ధతిగా మార్చుకున్న వాళ్ళు కొందరు పోలీసు డిపార్టుమెంట్‌లో ఉన్నారంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. వారు గ్రామాల్లో సృష్టించిన భయానక వాతావరణాన్ని, అమాయకుల చిత్రహింసను, బూటకపు ఎన్‌కౌంటర్లను మరికొన్ని కథల్లో చిత్రీకరించారు. అతని పీడన వలస దారిద్ర్యం నుండి అణగారిన ప్రజలను ఎవరూ రక్షించలేరని తెలిపేకథ “పరిష్కారం”. పోలీసులు కోర్టు వ్యవస్థనే ఏమారుస్తున్నారని తెలిసినా ఏమీ చేయలేని న్యాయమూర్తుల నిస్సహాయత కూడా ఈ కథల్లో అంతర్లీనంగా కనిపిస్తుంది.

అధికారమదంతో ఒక స్త్రీ జీవితాన్ని నాశనం చేసిన ఆఫీసర్‌ను “షీల్డ్” కథలో చూస్తే, అవకాశవాది - లేకి మనస్తత్వం కలిగిన మిత్రుడ్ని ‘మనిషిలాంటి కుక్క’ గా నిరూపించిన విధానం బాగుంది. దొంగపేర్లతో భూమినంతా ఆక్రమించుకున్న కామందులకు వ్యతిరేకంగా పోరాడి, చచ్చికూడా వాళ్ళకు సింహస్వప్నంగా నిలిచిన ముసలయ్య అందరికి “పనికొచ్చే మనిషి” గా నిలబెట్టిన విధానం మన మనసులను కదిలిస్తుంది. ఆసక్తికరంగా రూపొందిన ఈ కథలన్నీ మనల్ని ఆలోచింపజేస్తాయి. స్కెచ్‌లు మాత్రం అబ్‌స్ట్రాక్ట్‌గా ఉండి తేలిపోయాయి.

- కె.పి. అశోక్‌కుమార్

రెప్పవేయని కన్ను
నందిగం కృష్ణారావు కథలు
ప్రోజ్ - పొయిట్రీఫోరమ్
హైదరాబాద్
వెల: 100/- పేజీలు: 143
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

స్వీకారం

అందాల అ ఆ లు
కూర్పు - మద్దులూరి రామకృష్ణ
వెల : 35
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అన్ని బ్రాంచీల్లో

భగవాన్ బుద్ధునికి
అనువాదం - సంకలనం: సవేర
వెల : 24/-
ప్రతులకు : వెంకటకృష్ణాపురం కాలనీ అమలాపురం
విశాలాంధ్ర, దిశ, మైత్రి, ప్రజాశక్తి బుక్ హౌస్‌లలో



వాన చూపు (కవిత్వం)
రచన: బడబాగ్ని శంకరరాజు
వెల : 35/-
ప్రతులకు : బి. శంకరరాజు
కేరాఫ్: బి.అరుణకుమారి ఎమ్.ఏ (లిట్)
పార్వతీపురం, 535 501
విజయనగరం జిల్లా ★



మధ్యప్రదేశ్ అటవీ సంపదకు పెట్టింది పేరు. ఇక్కడ ప్రకృతి ప్రసాదించిన అనేక రకాల వృక్షాలతో అలరారుతున్న అడవులు నయన మనోహరంగా పర్యాటకులకు కనువిందు చేస్తుంటాయి. ఇక్కడ దేశంలోనే పేర్గాంచిన కాన్హా వన్యప్రాణి సంరక్షణ కేంద్రంతో పాటు అనేక జాతీయ పార్కులు ఉన్నాయి. వాటిలో చెప్పుకోదగింది బాంధవఘడ్ నేషనల్ పార్క్. ఇది ప్రకృతి అందాలతో పాటు మానవ మేధస్సుతో ఏర్పాటు చేసిన అందాలకు నెలవుగా ఉంది.

ప్రకృతి సోయగాల బాంధవఘడ్

సరోజిని

బాంధవఘడ్ నేషనల్ పార్క్ షహడోల్ జిల్లాలో 448 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇది వింధ్య పర్వత సానువుల్లో ఉంది. ఈ పార్క్ 1968 నుంచి పర్యాటకులకు మానసికోల్లాసాన్ని కల్గిస్తోంది.

ప్రకృతి మానవ మేధస్సుకు అందని ఎన్నో అద్భుతాలను సృష్టిస్తోంది. వాటిలో భాగమే ఈ ప్రాంతం. ఇక్కడ సాల్ వృక్షాలతో పాటు అనేక రకాలైన వృక్షాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ అడవుల్లో వెదురు పొదలకు కొదవ లేదు. వన్య ప్రాణులను చూడాలనే ఆసక్తి ఉన్న పర్యాటకులకు ఇక్కడ అనేక రకాలైన క్రూర జంతువులతో పాటు సాధు జంతువులు, పక్షులు కనువిందు చేస్తాయి. ఈ ప్రాంతంలో 22 రకాల క్షీరదాలు, 250 రకాల పక్షి జాతులు ఉన్నాయి. ఈ పార్క్‌లో పెద్ద సంఖ్యలో పులులు, ఇతర క్రూర జంతువులు ఉన్నాయి. గ్రేట్ గౌర్, అడవి దున్న, సాంబార్, లేళ్ళు, ఇంకా అనేక జంతువులు ఉన్నాయి. అవి పొదల్లోంచి వచ్చి తిరుగుతూ ఉంటే చూడ ముచ్చటగా ఉంటుంది. ఇంకా అనేక రకాల నక్కలు, ఎలుగుబంట్లు, ముంగీసలు, చారల హైనాలు, అడవి పిల్లులు, అడవి పందులు, చుక్కల లేళ్ళు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. వీటిలో పాటు ముచ్చట గొలిపే ఉడతలు, పందికొక్కులు వంటివి కూడా కన్పిస్తాయి.

కొండలపై నుంచి దూకుతూ పిల్ల కాలువలుగా మారి ప్రవహిస్తున్న ప్రవాహాలు, సరస్సుల గట్ల మీద, తేమ ప్రదేశాల్లో అనేక రకాల పక్షులు కిలాకిలా రావాలు చేస్తూ చూడ ముచ్చట గొలుపుతాయి. అనేక రకాల బాతులు, కొంగలు, కాకులు, రాబందులు, పావురాలు, పారాకీట్‌లు, కింగ్ ఫిషర్ వంటి పక్షులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. అనేక రకాల పాములు కూడా ఇక్కడ కన్పిస్తాయి. వాటిలో త్రాచుపాము, కొండముచ్చులు, నీటి పాములు, ఇంకా అనేక రకాల పాములు, బల్లి జాతికి చెందినవి ఇక్కడ దర్శనమిస్తాయి.

సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం కట్టిన కోట ఒకటి ఉంది. ఇది పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. వాకాటకులు, సెంగారులు, కాల్‌చురీ వంటి అనేక రాజ వంశాలు పాలన చేసినందుకు చిహ్నంగా ఈ కోట మిగిలి ఉంది. ఈ కోటకు చుట్టూ అనేక గుహలు, గుహాలయాలు, సంస్కృతంలో లిఖించిన శిలా ఫలకాలు ఉన్నాయి.

ఈ పార్క్‌ను వర్షాల కారణంగా జులై 1వ తేదీ నుంచి అక్టోబర్ 31 వరకూ, ఫిబ్రవరి నుంచి జూన్ వరకూ మూసి ఉంచుతారు. ఇక్కడకు రావాలంటే చలికాలమే చాలా అనుకూలం. ఇక్కడకు వెళ్ళాలంటే ఖజురహో నుంచి ఐదు గంటల ప్రయాణం ఉంటుంది. ఖజురహో దేవాలయాల శిల్ప సంపద ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విషయం తెలిసిందే. అక్కడ మానవ నిర్మిత అందాలను దర్శించిన పర్యాటకులు బాంధవఘడ్‌లో ప్రకృతి అందాలను తిలకించగలుగుతారు. ఈ మార్గంలో కేన్ నది ఉంది. ఈ నదిలో ఘరియాల్ వద్ద ఉన్న మొసళ్ళ సంరక్షణా కేంద్రాన్ని కూడా సందర్శించి తీరవలసినదే. ఇక్కడికి సమీప రైల్వే స్టేషన్లు జబల్‌పూర్, కత్నీ, సత్నా, ఉమారియా. ప్రభుత్వ, ప్రయివేట్ బస్‌లు కత్నీ నుంచి ఉమారియాకు, సత్నా నుంచి బాంధవఘడ్‌కు ఉన్నాయి. సత్నా, జబల్‌పూర్, కత్నీ, ఉమారియా, బిలాస్‌పూర్, ఖజురహో నుంచి టాక్సీలు అందుబాటులో ఉన్నాయి.

పార్క్‌లోకి వెళ్లాలంటే రెండు మార్గాలున్నాయి. ఒకటి మోటారు వాహనం కాగా రెండవది ఏనుగులపై ఎక్కి వెళ్ళాలి. ప్రస్తుతం అన్ని రకాల జంతువులూ రెండు రకాలకు సర్దుకు పోతున్నాయి. అయినప్పటికీ నెమ్మదిగా మాట్లాడుకోవడం మంచిది. అలాగే చాలా నెమ్మదిగా వెళ్తే జంతువులను చాలా సమీపం నుంచి చూసే అవకాశ ముంటుంది. జీప్ సఫారీలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ తిరుగుతాయి. ఈ సమయంలో అయితే జంతువులు, పక్షులు బాగా తిరుగు తుంటాయి. అందువల్ల పెద్ద సంఖ్యలో వాటిని చూసే వీలుకలుగు తుంది. ★

టీవీ నందుల గ్రహీతలు జగ్గరాజు, దేవేంద్రలకు

ఎక్కడైనా ప్రజాకళాసారస్వతమే

- శంకర్

డిసెంబర్ 22న రాష్ట్రప్రభుత్వం టీవి నందుల ప్రదానోత్సవం చేసింది. ఆ అవార్డులలో ఉత్తమ సందేశాత్మక టెలీ ఫిల్మ్‌గా "పిల్లల చదువు-పెద్దల బాధ్యత", ఎన్నికయ్యింది. ఆ సినిమా నిర్మాత ఎం సరోజిని, దర్శకుడు ఎం జగ్గరాజులకు, ఉత్తమ గేయ రచయితగా "పాలగిన్నెలో జాబిలి" టెలీ ఫిల్మ్‌లోని పాట రాసిన దేవేంద్రకు, అందులోని బాలనటుడు నాగరాజుకు ఉత్తమ బాలనటుడు అవార్డులు వచ్చాయి. ఒక విశేషమేమంటే ఈ అవార్డుల గ్రహీతలు ప్రజానాట్యమండలి ప్రజాకళాకారులవ్వడం. వారు ఎక్కడున్నా వారి గళం, స్వరం, అభినయం ప్రజాకళా సారస్వతమవ్వడం.

జగ్గరాజు ఎన్నో సంవత్సరాలుగా ప్రజాకళారంగాన కృషిచేస్తున్న కళాకారుడు. ఉద్యమ కళాకారుడుగా అనేక ప్రక్రియల్లో కళారూపాల అనుసృజన చేయడంలో అయనకు వెన్నతో పెట్టిన విద్య. ప్రొసీనియం పద్ధతిలో స్టేజీ నాటక రంగాన, 'ఏ థియేటర్ ఇన్ ద షోల్డర్ బ్యాగ్' అనే పద్ధతిలోని వీధినాటక రంగాన అనేక అనుభవాలు ఉన్నాయి. మారుతున్న కాలానికను గుణంగా మీడియా చాలా వేగవంతమవడాన్ని, ఎలక్ట్రానిక్ మీడియాలో సైతం ప్రజాకళాప్రక్రియను ఎలా కళాత్మకం చేయాలి అనే తపన కలవారు ఈ జగ్గరాజు. అందుకే టెలీఫిల్మ్ నిర్మాణం, దర్శకత్వం, అభినయాలలో ప్రవేశించారనిపిస్తుంది. దూరదర్శన్ తదితర ఛానళ్ళలో ఇంతకుముందు కొన్ని టెలీఫిల్మ్‌లు నిర్మించి ఒకింత అనుభవం గడించారు. సజ్జోగం, అనగనగా ఒక ఊరు, గమ్యం, అలుగు(గిరిజనులపై) మొదలైన డాక్యుమెంటరీలు, డాక్యుడ్రామాలు, టెలీఫిల్మ్‌లు రూపొందించారు. 'కొత్త చివుళ్ళు' అనే వయోజన విద్య కథాంశంగా తీసిన టెలిఫిల్మ్‌కి బంగారు నంది అవార్డు రావడం జగ్గరాజుగారికి ఎనలేని ప్రోత్సాహాన్నిచ్చింది.

అవార్డు అందుకున్న 'పిల్లల చదువు-పెద్దల బాధ్యత' బాలకార్మిక వ్యవస్థ రూపుమాసిపోవాలని ప్రతీ ఫ్రేమ్‌లో గాఢంగా పలికించిన డాక్యుడ్రామా. ఈ ఫిల్మ్ ఒక ఉపాధ్యాయుడు పాత్ర దృష్టికోణంలోంచి ప్రేక్షకులకు అర్థమయ్యేలా చిత్రీకరించారు. మాడ్యూల్-1, 2, 3... ఇలా పలు భాగాలుగా ఎడిట్ చేసిన ఈ డాక్యుడ్రామా ఫిల్మ్ ఒక చక్కటి, చిక్కటి సింబాలిక్ దృశ్యంతో మొదలౌతుంది. చిల్లులు పడ్డ టాంకర్ నుంచి కారిపోతున్న నీరుని కష్టపడి ఓ పదిమంది బిందెలతో పట్టి, మళ్ళీ అదే టాంక్‌లో పోస్తుంటారు. అలా నీరుపోకుండా చూద్దానికే వున్నవాళ్ళు చాలకుంటే, మరో కొత్త చిల్లు పడుతుంది. ఈ దృశ్యానికొక వ్యాఖ్యానంతో మొదలయ్యే ఈ ప్రతీకద్వారా సమస్య మూలాన్ని, పరిష్కారాన్ని పట్టించుకోవాలే తప్ప పైపై చిట్టిపొట్టి పరిష్కారాలెన్ని చేపట్టినా బాలకార్మికత రూపుమాసిపోదని చెబుతుంది. ప్రతీ సన్నివేశం ఒక కోణంలో సమస్యను వివరించాక, 'బ్రేక్ ఫర్ డిస్కషన్' అంటూ మీరూ చర్చించండని ప్రేక్షకుల్ని కూడా డాక్యుడ్రామాలోఇన్ వాల్వు చేయడం ప్రజలపట్ల బాధ్యత గల డైరెక్టర్లు మాత్రమే చేసే ఓ మంచి ప్రక్రియ. అసలు దీనిని జర్మన్ నాటక తత్వవేత్త బెర్టోల్డ్ బ్రెహ్ట్ ప్రవేశపెట్టిన 'ఎలియనేషన్ ఇన్ థియేటర్' కు చెందిన ఒక ముఖ్య విషయం. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, పిల్లల బడికెళ్ళి చదువు కోడానికి పేదరికం ఒక పెద్ద అడ్డంకిగా ఎలా ఉందో... ఉన్నంతలోనే దొరికే అవకాశాలలో బాల కార్మికులైన పిల్లల్ని, పేదరికం ఇంటి వద్దే ఉంచేయబడ్డ ఆడపిల్లల్ని బడికి పంపడానికి గల అవకాశాలన్నింటినీ ఎన్నో కోణాల్లో

అవార్డు అందుకుంటున్న జగ్గరాజు, దేవేంద్ర

రూపుకట్టించారు. కొన్ని కారణాలు ఒకోసారి సాకుల్లా ఉంటాయి. అచ్చు రాజుగారు ఏడుచేపల కథలా... ఇటువంటి జానపదకథా సాహిత్య సింబలిజాన్ని కూడా చక్కగా ప్రయోగించారు. మొత్తంగా జగ్గరాజు ఎన్నో రకాల సమకాలీన, అభివృద్ధికర సాంకేతిక విలువలతో ఈ పిల్లల చదువు-పెద్దల బాధ్యత' డాక్యుడ్రామా దాదాపు రెండున్నర గంటల నిడివి గల సినిమాగా రూపొందించారు. ఈ కష్టానికి, ఈ సృజనకు రావల్సిన గుర్తింపే వచ్చింది.

దాదాపు ఇదే అంశంతో ఓ చక్కని కథాగమనంతో రూపొంది చిన మరో బుల్లితెర చిత్రం 'పాల గిన్నెలో జాబిలి'. పెద్దతెర సినిమాలో బాలనటులుగా వస్తున్న వారిలో చాలా మంది చక్కటి ముక్కూ మొహం, ఎర్రటి బుగ్గలు, లేలేత శరీరఛాయలు గలవారే. కానీ ఈ సినిమాలో నటించిన నాగరాజు నిజంగానే బాలశ్రామికుడని విన్నాం. తన జీవితాన్నే మనందరి ముందు సజీవంగా పెట్టాడు. రాజయ్య- మంగమ్మల కొడుకు శ్రీను ఎలియాస్ 'ఒరే సీనుగా'. బడికెళ్ళలేని పేదరికంలో మేకల్ని మేపుతూ బడినీ, బడిలో చదివే పిల్లల్ని, వారి చదువుకుంటు న్నప్పుడు వచ్చే శబ్దాల్నీ ఓ వీనులవిందైన సంగీతంలా వింటుంటాడు. బడికెళ్ళాలని తపనపడతాడు. చదువుకోవాలనుకున్న అతని కోర్కెకు ఎన్నెన్ని అడ్డంకులో చాలా హృద్యంగా చూపుతారు. చివరికి గ్రామ, పట్టణ బాలకార్మికుడిగా మారి, దొంగ అనే ముద్రపడి చిత్రహింసలకు మరణిస్తాడు. ఈ కథనమంతా మామూలుగా సాగినా... నాగరాజు అభినయం, నేపథ్యంలో దేవేంద్రగారు రాసిన పాట ప్రేక్షకుల మనసుల్లో చిరకాలం ముద్రపడేస్తుంది. ఇదంతా ఒకెత్తు. చివరలో మళ్ళీ ఈ సినిమా కథ ప్రకారం ముగిసిన అనంతరం కొనసాగిన తీరు విలక్షణమైంది. ఫలానా పాత్ర ఇలా చేయకుండా ఉంటే... ఫలానా పాత్ర ఇలా మాట్లాడకుండా అలా మాట్లాడివుంటే... అనే తీరులో చెప్పినతీరు బ్రెహ్టియన్ ఎలియనేషన్‌కి చక్కటి ఉదాహరణ. సరైన ప్రయోగం కూడా. ఇంతటి ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక సినిమాకు హైలైట్ "నా భారతదేశంలో భవిత పేరు బాల్యం రా/మేలుకొని కలగంటే సుందరమగు స్వప్నంరా" పాట. దేవేంద్ర ప్రజాకళారంగాన పేరున్న ప్రజా పాటల రచయిత. ప్రజా ఉద్యమాలకే కాదు, ఏ కొద్దో గొప్పో ప్రజలకుపయోగం అనుకున్న ప్రభుత్వ కార్యక్రమాలకు, స్వచ్ఛంద సంస్థలకు కూడా అనేక పాటలు రాశారు. అక్షరాస్యతా కార్యక్రమానికై "చదువంటే మూడో కన్ను", "ఎక్కడమ్మా నీవు లేనిది" లాంటి అనేక గీతాలు రాశారు. దేవేంద్ర రాసిన 'తొలిపొద్దు' ప్రజాశక్తి తొలిపేజీలోనే కనబడుతుంది. దాదాపు వందపాటలు ఈ అవార్డు కమిటీముందుకు రాగా దేవేంద్ర రాసిన 'దేశభవిత పేరు బాల్యం' పాటకు రావడం అయనలోని ప్రజాదృక్పథానికే అవార్డు వచ్చినట్లయ్యింది.

మొత్తంగా పెద్దతెర నందీ అవార్డులొచ్చిన అంశాలకూ, చిన్నతెర నంది అవార్డులొచ్చిన అంశాలకు ఓ చక్కటి విభజనరేఖ జగ్గరాజు, దేవేంద్ర, నాగరాజు, సరోజినిల అవార్డులు అనడంలో ఏ సందేహమూ లేదు. ★

సునామీ ఐ హేట్ యూ!

కరాళ నృత్యాలతో
ప్రజల్ని పట్టణాల్ని కుమ్మేసి
విధ్వంసాన్ని సృష్టించి
కడలి ఒడిలో కుక్కేసి
వేలాదిమందిని చంపేసిన
సునామీ! ఐ హేట్ యూ!
కనురెప్పపాటులో
విలయతాండవంతో విరుచుకుపడ్డావు
ఆదమరచిన వారిని పొట్టన పెట్టుకున్నావు
అన్యాయంగా నగరాల్ని ముంచెత్తావు
నామరూపాలు లేకుండా నాశనం చేశావు
నిండు కుటుంబాల్ని నట్టేటా ముంచావు
సునామీ! ఐ హేట్ యూ!
పొద్దు పొడవక ముందే
కెరటాల కత్తులతో కుత్తుకల్ని పొడిచావు

భార్యల్ని కోల్పోయిన భర్తలు
పిల్లల్ని కోల్పోయిన తల్లులు
తల్లుల్ని పోగొట్టుకుని అనాదలైన పిల్లలు
ఉమ్మడి కుటుంబాలను
ఉనికి లేకుండా చేశావు
దిక్కులేని దీనుల్ని చేశావు
సునామీ! ఐ హేట్ యూ!
తీరాలను, దీవులను అతలాకుతలం చేశావు
కులమతాలు లేవు
భాషాభేదాలు తెలియవు
అంతా నాకు ఒకటే అనుకున్నావు
వేలాదిమందిని బలి తీసుకున్నావు
విరుచుకుపడ్డ కెరటాలతో జలతర్పణ చేశావు
వీరూ వారూ అని చూడకుండా
కెరటాల కౌగిలితో పిప్పి చేశావు

సునామీ! ఐ హేట్ యూ!
సు నామీ!
నీ నామంతో ప్రపంచం దుఃఖిస్తోంది
నీ విధ్వంసంతో లోకమంతా హాహాకారాలు
చేస్తోంది
నీ ఉగ్ర రూపం తలుచుకుని
భయంతో వణికిపోతోంది
ఉవ్వెత్తున లేచి ఉసురుతీసే నీ ఆవేశం
ఉలిక్కిపడేలా చేస్తోంది
మా జోలికి రావద్దని
ప్రపంచమంతా వేడుకోంటోంది
సునామీ మా దరికి రావద్దోయ్
సునామీ ఐ హేట్ యూ!

– పి. రాజేంద్ర



కడలి కన్నీర

ఉప్పు ఉప్పెనై వచ్చే
మత్స్యకారుల హృదయాలలో గునపం దించే
కడలి కన్నీర చూస్తే
ఆ హృదయ విదారకం చూస్తే

నా నోట పలికింది ఓ శోక కవిత
హిందు మహాసముద్రంలో చిన్ని చీలిక
సునామీ లేచింది ఓ పెను ముప్పుగా
ఇండోనేషియా మాల్ దీవులను ముంచింది.

భరత శ్రీలంకల మీదకే ఎగసింది.
పౌర్ణమి సముద్ర స్నానం శ్రేష్ఠమని
చల్లనిగాలిలో
ఉల్లెచ్చుని సూర్యుని వెలుగులో పవిత్ర స్నాన
మాడుతున్న వారెందరో
చేపలవేటకై వెళ్ళిన మత్స్యకారులెందరో..
అంతలో అలలే మృత్యు కెరటాలయ్యే
కల్లోలాలే సృష్టించే
కోట్ల రూపాయలు నష్టంమొసగే.

ప్రకృతి విలయ తాండవం చేస్తుంటే
కన్నీరు మున్నీరు అవుతున్న జనం
మృత్యువు విచ్చల విడి విహారం చేస్తుంటే
అలలకెగిసి ఎగిరిన ప్రాణాలు ఎన్నో
అలలపై నాట్యమాడిన వాహనాలు ఎన్నో

ఈ భూకంప కెరటం
భారతావనికి గర్భశోకం
మత్స్యకారులకు విలాపం
మన మందరం ఉన్న దానిలో సహకరిద్దాం
మనం కూడా దానశీలులం అనిపించుకొందాం
వారి కన్నీటి ధారలకు చిన్ని, ఆనకట్ట వేద్దాం
వారి అకలి తీర్చే ప్రయత్నం చేద్దాం.

- ఎం.వి.యస్. రవికుమార్

మహోగ్ర జల ప్రళయం

సముద్ర గర్జాన..
భూ ప్రకంపన, సాగరుడి ప్రకోపన
కలగలసి సునామీ
భీకర జల ప్రళయగర్జన
ఉవ్వెత్తున ఎగసి ఎగసి పరిధి దాటి
జనావాసాలపై బడిన –
సాగర కెరటాల ఘోష

తీర ప్రాంతపు ఊళ్ళను ముంచెత్తి
ఎందరిదో ఆపింది శ్వాస
తటాలున తరుముకొచ్చిన అలల హోరు
పరుగులెత్తే మనుషుల తీరు
మాటల కందని దృశ్యాలు
వ్రాయగలేనివి శోకాలు

ఎటు చూసిన శకలాలే
శ్మశాన శోక గీతాలే
దుర్గంధ దుర్వాసనా మృతదేహాలే

హృదయ విదారక ఆక్రందనలే
క్షణం క్షణం భయం భయం
అనుక్షణం భయావహం
అదోవిషాదాల మృత్యు జగత్తు
ప్రకృతి కన్నెరచేసిన విపత్తు
ఇరు భూతాల కోపం మానవ మనుగడకు శాపం

కనుమరుగైన బిడ్డలు – కనుమూసిన తల్లులు
కడలి కెరటాలలో కానరాని తండ్రులు
సాగర అలల్లో అల్లాడిన స్నేహితులు
భార్యలొదిలిన భర్తలు – భర్తలొదిలిన భార్యలు

ఒకరి నొకరు వదలలేక వదులుకొని
బంధాలను తెంపుకొని
సుడులలో చిక్కుకొని కొట్టుకపోయి
మిగిలిన వారు సర్వం పోగొట్టుకొని నిరాశ్రయులై
చూస్తున్నారు మానవతా స్పందన చేయూతకై

- కూరాకు వెంకటేశ్వర్లు

న్యాయసలహాలు



జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

ఇంటిముందు అవరోధం

నాలుగు రోడ్లు కలిసే చోట ఉన్న మా స్థలం ఎదురుగా ఓ ఫాన్స్‌వాళ్ళు 22సం॥ క్రిందట పక్కా బస్ షెల్టరు నిర్మించారు. ఇపుడు వారు ఎవరూ లేరు. 10సం॥ క్రిందట మేము ఇల్లు నిర్మించుకున్నాము. మా యింట్లో నుంచి రోడ్డు మీదకు వెళ్ళాలంటే ఆ షెల్టరులో నుంచే వెళ్ళాలి. ఇప్పటి దాక అలానే వెళ్తున్నాము. కాని కొందరు పోకిరివాళ్ళు దీన్ని ఓ గదిలా గోడలు కడుతామంటూ బెదిరిస్తున్నారు. ఆ షెల్టరును హద్దుగా చేసుకొని చుట్టుప్రక్కల వారు పక్కాషాపులు రోడ్డు నాక్రమించి కట్టుకున్నారు. పెరిగిన ట్రాఫిక్‌కు ఆ షెల్టరు అవరోధంగా కూడ ఉంది. మాకు అవరోధంగా ఉండి, అక్రమాలకు అవకాశం కల్పిస్తూ, ట్రాఫిక్‌కు కూడ అవరోధంగా ఉంది. చాలా సం॥ క్రితం కట్టిన ఆ షెల్టర్‌ను తొలగించాలంటే మేము ఎలాంటి ప్రయత్నాలు చేయాలి.

- కె.కృష్ణ

మీరు సంబంధిత మున్సిపాలిటీ అధికారులకు, మరియు ఆర్.టి.సి అధికారులకు మీ ఇబ్బందిని మరియు దీని తీసివేయాల్సిన పరిస్థితులను వివరంగా వివరిస్తూ దరఖాస్తు పెట్టుకోవాల్సి ఉంటుంది. దీని మీద స్పందన ఉంటే వారే తీసివేయగలరు. లేదా మీరు కోర్టును ఆశ్రయించాల్సి ఉంటుంది. మీరు హైకోర్టులో రిట్ పిటిషన్ వేయవచ్చు. లేదా మీ దగ్గరలోని సివిల్ కోర్టులో కూడా దావా వేసుకోవచ్చును. కోర్టును ఆశ్రయిస్తే మీకు తగిన న్యాయం చేకూరగలదు.

ట్రిబ్యునల్‌కు కేసువెయ్యాలి

డిఎస్‌సి-2003 ద్వారా టీచర్ పోస్టులు భర్తీకి, నాన్ జాయినింగ్ పోస్టులు వెనుక గల అభ్యర్థులతో భర్తీ చేయకపోవడంవల్ల ఎన్నో పోస్టులు మిగిలిపోతున్నాయి కదా! దీనిని వ్యతిరేకిస్తూ నాన్ జాయినింగ్ పోస్టు వెనుక గల మెరిట్ వారితో భర్తీ జరగడానికి కోర్టు లేదా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చా? ఖర్చు ఎంత అవుతుంది? ఎలా వెళ్ళాలి?

- కె.వి.ఎస్.ఎస్.ప్రకాష్, నర్సాపూర్
పశ్చిమ గోదావరి.

ఆం.ప్ర. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో అప్లికేషన్ దాఖలు చేసుకోవచ్చును. దానికిముందు అధికారులకు అర్జీలు పెట్టి చూడండి. ఫీజు అనేది అడ్వకేటును బట్టి ఉంటుంది. పెద్దగా ఖర్చు ఏమికాదు. 2000 నుండి 5000 రూ॥ ఉంటుంది.

ఎన్.ఎం.ఆర్‌లు-సర్వీసు కంటిన్యూ

నేను నీటి పారుదల శాఖలో (3/80) నుండి యన్.యం.ఆర్. వర్కు ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచుండగా 25-3-84 డిపార్టుమెంటు వారు సర్వీసు నుంచి సీనియర్ అయిన నన్ను తొలగించి, జూనియర్ సిబ్బంది కంటిన్యూ చేయడం వలన వెంటనే తదుపరి సర్వీసు కొరకు సంబంధిత అధికార్లను అర్జీ ద్వారా మరియు స్వయముగా కలసినప్పటికీ న్యాయం జరగలేదు.

వెంటనే లేబరు కమీషనరు/ఏలూరు మరియు లేబరుకోర్టు, గుంటూరులలో యిద్దరి మధ్య వివాదము జరిగి రెండు కార్యాలయాలందు అటెండరు బెన్‌పిన్‌పిటు కంటిన్యూటి సర్వీసు జడ్జిమెంటు యిచ్చి నకలు గవర్నమెంటు లేబరు లా ద్వారా నా పేరు మీద జి.ఓ. వెలువడినది. డిపార్టుమెంటు వారు లేబరు కోర్టు తీర్పు అమలు చేయకపోతే హైకోర్టు వెళ్ళగా, హైకోర్టు ముందు రీ-యిన్‌స్టేట్ (ఇన్‌టియం ఉత్తర్వులు) యిచ్చియున్నారు.

కోర్టు ఉత్తర్వులు ప్రకారము రీ జాయినింగు అయి (8-89) అప్పటి నుండి డ్యూటీ చేయుచున్నాను. తదుపరి హైకోర్టు 10-4-98 ఆల్ ఆదర్ అటెండెంట్ బెనిఫిటీ లైక్ కంటిన్యూటి సర్వీసు జడ్జిమెంటు యిచ్చినారు.

కోర్టు ఉత్తర్వులు, గవర్నమెంటు వారి ఉత్తర్వులు ప్రకారము 5సం॥లు సర్వీసు పూర్తి చేసిన వారికి రెగ్యులర్ స్కేలు అనుమతి కొరకు గవర్నమెంటు వారి నివేదిక తెలిపినారు. గవర్నమెంటు వారి నుండి 6సం॥లు నుండి అనుమతి రాలేదు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం కంటిన్యూటి వలన ది.25-3-84 నుండి 27-8-89 వరకు డిపార్టుమెంటు వారి ద్వారా ఏర్పడిన కండోనేషను కాలమునకు న్యాయ స్థానము వారు యితర రకముగా ఉంటే న్యాయ సలహా యివ్వ వలసినదిగా లాయరు గార్ని మిక్కిలి ప్రార్థించుచున్నాను.

- బి.వి.సుభద్రరావు, కవుతరం
కృష్ణా జిల్లా.

మీరు జడ్జిమెంట్‌లో కంటిన్యూటీ సర్వీసు అని వ్రాసారు. కాని ఆ తరువాత మీకు రెగ్యులర్‌గా అప్పాయింట్ మెంటు ఇచ్చారా లేదా అనేది తెలువలేదు. రెగ్యులర్ అప్పాయింట్‌మెంటు ఇచ్చి ఉంటే మీరు ప్రభుత్వ ఉద్యోగి అయివుండేవారు. రెగ్యులరైజ్ అయితే అన్ని బెనిఫిట్స్ వర్తిస్తాయి. మీరు ఈ పాటికే న్యాయవాది గారి ద్వారా వ్యాజ్యం నడిపిస్తున్నారు. అన్ని కేసులు ఫైనల్ కాలేదు. ఇంకా చాలా డిపార్ట్‌మెంట్‌ల వారి ఎన్.ఎం.ఆర్.ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. మీకు క్లియర్ వేకెన్సీ ఉంటే G.O.MS 212 బట్టి ఇవ్వాల్సి ఉంటుంది.

రుచి

బెల్లం లడ్డూ

కావలసిన వస్తువులు:

శనగపిండి	:	ఒక కిలో
బెల్లం	:	ఒకటిన్నర కిలో
నూనె	:	ఒకటిన్నర కిలో
బియ్యం పిండి	:	పావు కిలో
యాలకులు	:	10 గ్రాములు

తయారు చేసే విధానం:

శనగపిండిని, బియ్యం పిండిని జల్లించి బూందీ పిండిలాగా నీళ్ళుపోసి కలపాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నూనె పోసి కాగనివ్వాలి. నూనె కాగాక బూందీ దూయాలి. బాగా కాలనిచ్చి తీసి వేయాలి. బెల్లం పాకం పట్టాలి. ముదురు పాకం వచ్చాక యాలకుల పొడి వేసి కలపాలి. బూందీ కూడా కలిపి తడి చేసుకుంటూ లడ్డూలు కట్టాలి. ఆరిన తరువాత లడ్డూలు చేయడం కష్టం. వేడివి చేయలేని వారు దీనిని ఒక వెడల్పాటి ప్లేటుకు నెయ్యి రాసి పోసి సమానంగా పరుచుకొని ముక్కలుగా కూడా చేసుకోవచ్చు. ఇది ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

సగ్గుబియ్యంతో చక్రాలు

కావలసిన వస్తువులు:

బియ్యం	:	ఒక కిలో
శనగపప్పు	:	వంద గ్రాములు
సగ్గుబియ్యం	:	అర కిలో
వెన్న లేక డాల్డా	:	వంద గ్రాములు
వాము	:	50 గ్రాములు
కారం	:	ఒక స్పూను
నూనె	:	ఒక కిలో
ఉప్పు	:	తగినంత

తయారుచేసే విధానం:

బియ్యం, సగ్గుబియ్యం, శనగపప్పు కలిపి పిండిమర పట్టించుకోవాలి. మెత్తగా బరకలేకుండా పట్టించుకోవాలి. వాములో ఇసుక లేకుండా శుభ్రం చేసుకోవాలి. కారం, ఉప్పు, వాము ఈ పిండి మిశ్రమంలో వేసి డాల్డా లేక వెన్న వేసి కలుపుకోవాలి. స్టౌ మీద బాండీ పెట్టి నూనెపోసి కగనివ్వాలి. కారప్పూస గిద్దలలో పిండి పెట్టి చక్రాలుగా చుట్టుకోవాలి. లావు చక్రాలు చేసుకోవచ్చు. సన్నకారప్పూస చేసుకోవచ్చు. ఇవి కరకరలాడుతూ చాలా రుచిగా ఉంటాయి. ఇవి వారం, పదిరోజులు నిల్వ ఉంటాయి. ఇవి పిల్లలకు జబ్బు చేయవు.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. పండుగ అయిపోయాక చెప్తున్నారేంటి? అనుకుంటున్నారా! మరి ఆదివారం వచ్చిందివాళేగా. సరే గాని అసలు విషయానికి వచ్చేద్దాం. మీ కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్ కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: **కలం స్నేహం**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : దోల సాయి రూప
వయసు : 9 సం॥
చదువు: 4వ తరగతి
హాబీలు: చదవడం, అల్లరి చేయడం
చిరునామా:
దోల సాయి రూప,
డాటరాఫ్ డి.పాపారావు,
నరసన్నపేట (పోస్ట్ & మం),
శ్రీకాకుళం జిల్లా.
పిన్: 532 486.

పేరు : కె.అఖండ తేజ
వయసు : 12 సం॥
చదువు: 8వ తరగతి
హాబీలు: డ్రాయింగ్ వేయడం, క్రికెట్ ఆడడం, టీవీ చూడడం.
చిరునామా:
కొమరం అఖండ తేజ,
సన్నాఫ్ దామోదరరావు,
సీతానగరం (గ్రా), పర్ణశాల (పోస్ట్),
దుమ్ముగూడెం (మం), ఖమ్మం జిల్లా.

పేరు : హెచ్.ఒ.ఎన్.సాయి వర్షిత్
వయసు : 5 సం॥
చదువు: 1వ తరగతి
స్కూల్: సిటీ పబ్లిక్ స్కూల్
హాబీలు: కథలు వినడం, టీవీలో కార్టూన్స్ చూడడం.
చిరునామా:
హెచ్.ఒ.ఎన్.సాయి వర్షిత్, గ్రాండ్ ఫాదరాఫ్ పి.రామారావు, డోర్ నెం: 7-9-3, మల్లిమనగులవారి వీధి, అనకాపల్లి. **పిన్:** 531 001.

పేరు : కె.ఆర్.కౌసర్
వయసు : 15 సం॥
చదువు: 10వ తరగతి
హాబీలు: ఇంగ్లీషు, ప్రజాశక్తి చదవడం, టీవీ చూడడం.
చిరునామా:
కెఆర్.కౌసర్,
10వ తరగతి,
జడ్.పి.జి.హైస్కూల్,
అచ్చంపేట, మహబూబ్‌నగర్ జిల్లా.

పేరు : పి.ప్రవీణ్‌కుమార్
వయసు : 11 సం॥
చదువు: 7వ తరగతి
హాబీలు: టీవీ చూడడం, క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి పేపరు, పుస్తకాలు చదవడం.
చిరునామా:
పి.ప్రవీణ్‌కుమార్,
సన్నాఫ్ పి.వి.రమణ, ఎన్.ఎస్.ఆర్ కాంప్లెక్స్, వేంపల్లె (పోస్ట్),
కడప జిల్లా. **పిన్:** 516 329.

పేరు : కె.పి.సోని సిగ్మా
వయసు : 7 సం॥
చదువు: 2వ తరగతి
హాబీలు: టీవీ చూడడం, క్యారమ్స్, షటిల్, కంప్యూటర్‌లో గేమ్స్ ఆడడం, చదవడం, చిత్రలేఖనం.
చిరునామా:
కె.పి.సోని సిగ్మా, గ్రాండ్ డాటరాఫ్ వి.ఎడ్విన్, ఇంటి నెం: 21-116, ఎస్.కె.డి. కాలనీ, 1వ రోడ్డు, ఆదోని, కర్నూలు జిల్లా. **పిన్:** 518 301.

పేరు : డి.లిఖిత సాయి
వయసు : 4 సం॥
చదువు: యు.కె.జి.
హాబీలు: చదవడం, క్రికెట్ ఆడడం, డ్రాయింగ్ వేయడం, పాటలు పాడడం, టీవీ చూడడం.
లక్ష్యం: డాక్టర్ కావడం.
చిరునామా:
డి.లిఖితసాయి, డాటరాఫ్ డి.రెడ్డి నరసింహులు (టీచర్), ఇంటి నెం: 6-69, సోమల (పోస్ట్ & మం), చిత్తూరు జిల్లా. **పిన్:** 517 257.